RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

నిజం మా నైజం

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామకృష్ణ సంపుటి : 13 సంచిక : 193 గురువారం, నవంబర్ 20 2025, పేజీలు - 8 వెల : 3/-




## మహిళల ఆత్మగౌరవానికి
# కోటి చీరలు

**హైదరాబాద్, నవంబరు18:** కోటి మంది మహిళలకు కోటి ఇంది రమ్మ చీరలు అందజేస్తామని తెలంగాణ ముఖ్యమ ంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. అర్హులైన ప్రతీ మహిళకు ఇంది రమ్మ చీరలను అందజేస్తామని పేర్కొన్నారు. దేశంలో రాజకీయ శూన్యత ఏర్పడిన సమయంలో ఇందిరాగాంధీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టారని గుర్తుచేశారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ఇందిరాగాంధీ ఎంతో కృషి చేశారని కొనియాడారు. (బుధవారం) ఇందిరమ్మ చీరల పంపిణీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులకు చీరలను అందజేశారు. అనంతరం ముఖ్యమంత్రి ప్రసంగిం చారు. ఇందిరమ్మకే సాధ్యం. బ్యాంకుల జాతీయకరణ, అగ్రికల్చర్ ల్యాండ్ సీలింగ్ చట్టాన్ని తీసుకువచ్చి పేదలకు భూములు పంచినా, పేదలకు ఇండ్లు కట్టించినా అది ఇందిరమ్మకే సాధ్యమై ందని గుర్తుచేశారు. పాకిస్థాన్‌తో భారతదేశానికి యుద్ధం జరిగిన సమయంలో ధీటుగా నిలబడి ఎదుర్కొన్న ధీశాలి ఇందిరమ్మ అని కీర్తించారు. దేశానికి బలమైన నాయకత్వం అందించిన ఘనత ఇందిరాగాంధీదని ప్రశంసించారు. ఇందిరమ్మ స్ఫూర్తితో తమ ప్రభుత్వం ముందుకు వెళ్తుందని తెలిపారు. మహిళలకు పెట్రోల్ బంకులు ఇచ్చి ప్రోత్సహించామని వివరించారు. ఆర్టీసీలో వెయ్యి



బస్సులకు మహిళలను యజమానులుగా చేశామని పేర్కొన్నారు సీఎం రేవంత్‌రెడ్డి. ఆడబిడ్డల పేరుతోనే ఇందిరమ్మ ఇళ్లు. 'మా ప్రభుత్వంలో మహిళల సంక్షేమంతో పాటు ఆర్థిక ఉన్నతి కలిగించే కార్యక్రమాలు చేపట్టాం. ఆడబిడ్డల పేరుతోనే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నాం. రాజకీయాల్లోనూ మహిళలకు తగిన ప్రాధాన్యం కల్పించాం. కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులుగా చేయాలని లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తున్నాం. తెలంగాణ ఆడబిడ్డలకు ప్రభుత్వం తరపున సారె పెట్టి గౌరవించాలని భావించాం. అందుకే కోటి మంది ఆడబిడ్డలకు కోటి చీరలు పంపిణీ చేయాలని నిర్ణయించాం. ఇందిరమ్మ జయంతి రోజున ప్రారంభించిన ఈ కార్యక్రమం డిసెంబర్ 9వ తేదీ వరకు గ్రామీణ ప్రాంతాల్లో పంపిణీ చేస్తాం. అలాగే, మార్చి 1వ తేదీ నుంచి 8వ తేదీ మహిళా దినోత్సవం వరకు పట్టణ ప్రాంతాల్లో అందజే స్తాం. ఈ విషయంలో మహిళలు ఆందోళన చెందొద్దు.. ప్రతీ ఆడబిడ్డకు చీరను అందిస్తాం. మొదటి విడతలో 65 లక్షల చీరలు పంపిణీ చేస్తాం. చీరల ఉత్పత్తికి సమయం పడుతున్న నేపథ్యంలో రెండు విడతలుగా చీరలను పంపిణీ చేస్తున్నాం. మహిళా మంత్రులు, మహిళా ఎమ్మెల్యేలు, మహిళా అధికారులు ఇందిరమ్మ చీర కట్టుకోవాలి. మీరే బ్రాండ్ అంబాసిడర్‌గా మారి ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని చాటాలి' అని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు.

## పుట్టపర్తిలో ప్రధాని సత్యసాయి స్మారక నాణెం, స్టాంపుల విడుదల



**పుట్టపర్తి:** పుట్టపర్తిలోని ప్రశాంత నిలయంలో సత్యసాయి శత జయంతి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ప్రధాని నరేంద్ర మోదీ ప్రశాంత నిలయానికి చేరుకుని సాయి కుల్వంత్ హాల్‌లో సత్యసాయి మహా సమాధిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీతో పాటు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో పాటు సచిన్ టెండూల్కర్, ఐశ్వర్యా రాయ్ బచ్చన్ తదితరులు హాజరయ్యారు ఈ కార్యక్రమంలో ప్రధాని మోదీ సత్య సాయి బాబా జీవితం, బోధనలు, సేవల స్మారకార్థంగా రూపొందించిన రూ.100 నాణెం, 4 తపాలా బిళ్లలను ఆవిష్కరించారు. అనంతరం సభికులను ఉద్దేశించి ప్రధాని ప్రసంగించారు. అంతకుముందు ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు ప్రముఖులు సత్య సాయితో తమ అనుబంధాన్ని నెమరు వేసుకున్నారు. మానవ సేవే మాధవ సేవ అని సత్యసాయి విశ్వసించారని, ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని ఏపీ సీఎం చంద్రబాబు ప్రశంసించారు ఈ కార్యక్రమం తర్వాత ప్రధాని మోదీ తమిళనాడులోని కోయంబత్తూరుకు వెళతారు ). అక్కడ ఆయన దక్షిణ భారత సహజ వ్యవసాయ శిఖరాగ్ర సమావేశం-2025ను ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమంలో, దేశవ్యాప్తంగా 9 కోట్ల మంది రైతుల ఖాతాల్లోకి రూ. 18,000 కోట్లకు పైగా విలువైన పీఎం-కిసాన్ 21వ విడతను ప్రధానమంత్రి విడుదల చేస్తారు. అనంతరం ఆ కార్యక్రమంలో ప్రధాని ప్రసంగిస్తారు.

## భూమిపై మనకు తెలిసిన దైవ స్వరూపం
# సత్యసాయి బాబా

**పుట్టపర్తి, నవంబర్ 19:** ఈ భూమిపై మనకు తెలిసిన, మనం చూసిన దైవ స్వరూపం భగవాన్ శ్రీ సత్యసాయి బాబా అని ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడుఅన్నారు. శ్రీసత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాల్లో సీఎం పాల్గొని ప్రసంగించారు. ప్రేమ, సేవ, ప్రశాంతత, పరిష్కారానికి బాబా ప్రతిరూపమన్నారు. లవ్ ఆల్.. సర్వ్ ఆల్.. హెల్ప్ ఎవర్.. హర్ట్ నెవర్ అనేది శ్రీసత్యసాయి చూపిన దారి అని చెప్పుకొచ్చారు. విశ్వశాంతి, విశ్వ సౌభాగ్యం, సకల జనుల సంతోషం అనే భావనతో ఆయన జీవిం చారని అన్నారు. భగవాన్ నడిచిన ఈ పుణ్యభూమిలో నేడు ఆయన శతజ యంతి వేడుకలు జరుపుకుంటున్నామని తెలిపారు. మానవ సేవే మాధవ సేవ అని నమ్మి దాన్నే బోధించారు... ఆచరించారని.. అలాగే ఫలితం చూపించారని సీఎం



వెల్లడించారు. ప్రేమ ఒక్కటే మతం, హృదయం ఒక్కటే భాష, మానవత్వమే కులం, అన్నిచోట్లా దైవం ఉందని బోధిం చారని గుర్తుచేశారు. నాస్తికులను కూడా ఆధ్యాత్మికత వైపు నడిపిం చారన్నారు. వేర్వేరు దేశాలు వేర్వేరు ప్రాంతాల ప్రజలను మనో దర్శనం తో ప్రభావితం చేశారని సీఎం తెలిపారు. మానవ సేవే మాధవ సేవ అనే ఆయన భావనతో శ్రీ సత్యసాయి భక్తులు మానవాళికి సేవలు అంది స్తున్నారని చెప్పుకొచ్చారు. భక్తుల్ని ఎంతో ప్రేమగా 'బంగారూ'... అంటూ ఆయన పిలిచే పిలుపు ఎప్పటికీ గుర్తుంటుందన్నారు. బాబాతో తనకు ఎన్నో అనుభవాలు ఉన్నాయని.. ట్రస్ట్ కార్యక్రమాలపై పలుమార్లు తనతో చర్చించారని ముఖ్యమంత్రి గుర్తుచేసుకున్నారు. విలువలతో కూడిన విద్యను 1వ తరగతి నుంచి ఉన్నత విద్య వరకూ ఉచితంగా అందించా రన్నారు. 102 సత్యసాయి విద్యాలయాలు... 60,000 మందికి ఉత్తమ విద్యను అందిస్తున్నాయన్నారు. సూపర్ స్పెషాలిటీ, జనరల్ ఆస్పత్రులు, మొబైల్ ఆస్పత్రుల ద్వారా రోజూ రోగులకు సేవలందుతున్నాయని తెలిపారు. రాయల సీమ ప్రజలకు తాగునీటిని అందించేందుకు ప్రశాంతి నిలయాన్ని తాకట్టుపెట్టి అయినా ప్రాజెక్టును పూర్తి చేయాలనుకున్నారని ఆనాటి సంగతులను గుర్తుచేశారు. ఈ విషయం తెలిసి భక్తులు ముందుకు వచ్చి కోట్లాది రూపాయలు విరాళంగా ఇచ్చారని తెలిపారు.

## వచ్చే రెండ్రోజులు మరింత
# చలిగాలులు



**హైదరాబాద్, నవంబర్ 19:** రాష్ట్రంలోని కొన్ని జిల్లాలలో వచ్చే రెండు రోజులు తీవ్రమైన చలి గాలులు వీస్తాయని వాతావరణశాఖ మంగళ వారం ఒక ప్రకటనలో హెచ్చరించింది. సం గారెడ్డి, మెదక్, కామారెడ్డి, నిర్మల్, ఆదిలా బాద్‌లో ఎల్లో అలర్ట్ జారీ చేసినట్టు పేర్కొ న్నది. ఆదిలాబాద్, సంగారెడ్డి, మెదక్, కామా రెడ్డి, ఆసిఫాబాద్, కుమ్రంభీం, నిర్మల్ జిల్లాల తోపాటు మరో ఐదు జిల్లాలలో తీవ్రమైన చలిగాలులు వీచే అవకాశం ఉన్నదని తెలిపి ంది. కనిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 4 నుంచి 5 డిగ్రీల సెల్సియస్ వరకు తగ్గే ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్-యూలో కనిష్ఠ ఉష్ణోగ్రతలు 6.8 డిగ్రీలు, సంగారెడ్డి జిల్లా రుద్రంగిలో 8.0 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైనట్టు వెల్లడించింది. రాష్ట్రవ్యాప్తంగా 14 డిగ్రీలలోపు ఉష్ణోగ్రతలు నమోదయ్యా యని, చలిగాలుల తీవ్రత నేపథ్యంలో ప్రజలు వైద్యులు హెచ్చరించారు.

## తెలంగాణ గ్రూప్ 2 సెలక్షన్
# లిస్ట్ రద్దు
## - హైకోర్టు సంచలన తీర్పు



దాదాపు పదేళ్ల క్రితం నిర్వహించిన తెలంగాణ గ్రూప్-2 పరీక్ష ఫలితాలపై తెలంగాణ హైకోర్టు సంచలనాత్మక తీర్పునిచ్చింది. 2015-16లో విడుదలైన ఈ నోటిఫికేషన్‌కు సంబంధించిన సెలక్షన్ లిస్ట్‌ను రద్దు చేస్తూ ఉన్నత న్యాయస్థానం మంగళవారం కీలక ఆదేశాలు జారీ చేసింది. టీజీపీఎస్సీ (కోర్టు ఆదేశాలను ఉల్లంఘించడమే ఈ తీర్పుకు ప్రధాన కారణంగా తెలుస్తోంది. ఓఎంఆర్ షీట్లలో వైట్‌నర్ వినియోగం. ఈ మొత్తం వ్యవహారం ఓఎంఆర్ ట్లలో వైట్‌నర్ వాడకం చుట్టూ తిరిగింది. నోటిఫికేషన్ ప్రకారం వైట్‌నర్‌ను వాడటం స్పష్టంగా తప్పు అయినప్పటికీ.. పరీక్ష రాసిన కొందరు అభ్యర్థులు తమ క్యాండిడేట్ వివరాలను నమోదు చేసేటప్పుడు వైట్‌నర్ వాడారు. 2016 నిర్వహించిన ఈ గ్రూప్ 2 పరీక్షలో ఈ అభ్యర్థులు చేసిన తప్పును పొరపాటుగా భావించి.. తమ పరిధి దాటి వ్యవహరించినందుకు టీజీపీఎస్సీపై ధర్మాసనం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. టీజీపీఎస్సీ 2019లో ఇచ్చిన మొత్తం ఎంపిక జాబితాను హైకోర్టు తక్షణమే రద్దు చేయాలని టీజీపీఎస్సీకి హైకోర్టు ఆదేశించింది. పరీక్షలో పారదర్శకతను పునరుద్ధరించడానికి.. అర్హులైన అభ్యర్థులకు న్యాయం చేయడానికి హైకోర్టు టీజీపీఎస్సీకి మార్గదర్శకాలను. డెడ్‌లైన్‌ను విధించింది. వైట్‌నర్ వాడిన అభ్యర్థులను తొలగించి వారికి సంబంధించిన మార్కులను లెక్కించకుండా.. మిగిలిన అర్హుల ఓఎంఆర్ షీట్లను మరోసారి పునఃమూల్యాంకనం చేయాలని ఆదేశించింది. ఈ పునఃమూల్యాంకనం ఆధారంగా రూపొందించిన నూతన సెలక్షన్ లిస్ట్‌ను ఎనిమిది వారాల్లో పూర్తి చేసి ప్రకటించాలని టీజీపీఎస్సీకి గడువు విధించింది. ఈ సంచలన తీర్పు, ప్రభుత్వ నియామకాల్లో న్యాయ వ్యవస్థ ప్రాధాన్యతను, పారదర్శకత ఆవశ్యకతను మరోసారి స్పష్టం చేసింది. ఈ తీర్పుతో ఇప్పటికే ఉద్యోగాల్లో సెటిల్ అయిన 2015 గ్రూప్ 2 అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు.

## సినిమా పైరసీ ఐబొమ్మ ఓనర్ ఇమ్మడి రవికి
# 5 రోజుల కస్టడి

రెండు తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన పైరసీ మూవీ రాకెట్ ఐ బొమ్మ కీలక సూత్రధారి ఇమ్మడి రవిని సీసీఐ పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. అయితే ఈ కేసులో తాజాగా కీలక పరిణాయం వెలుగు చూసింది. ఐబొమ్మ రవికి కోర్టు కస్టడీ విధించింది. ఐబొమ్మ సినిమా పైరసీ కేసులో గత నాలుగు రోజుల క్రితం ఇమ్మడి రవిని హైదరాబాద్ సీసీఎస్ పోలీసులు అరెస్ట్ చేశారు. అయితే ఈ కేసులో తాజాగా అతన్ని కస్టడీకి కోరుతూ పోలీసులు నాంపల్లి కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. పోలీసులు




పిటిషన్‌ను పరిగణలోకి తీసుకున్న నాంపల్లి కోర్టు.. విచారణ జరిపింది. ఈ కేసులో ఇమ్మడి రవిని ఐదు రోజుల పాటు పోలీసు కస్టడీకి అనుమతిస్తూ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. కోర్టు ఆదేశాలతో ప్రస్తుతం జైల్లో ఉన్న ఇమ్మడి రవిని సైబర్ క్రైమ్ పోలీసులు త్వరలోనే కస్టడీకి తీసుకోనున్నారు. ఈ కస్టడీలో రవి నుంచి కీలక సమాచారాన్ని రాబట్టాలని పోలీసులు చూస్తున్నారు. ఇదిలా ఉండగా రవి కేసులోకి అటు ఈడీ కూడా ఎంట్రీ ఇచ్చింది. బెట్టింగ్ యాప్స్ నుంచి ప్రకటనల రూపంలో ఇమ్మడి రవికి విదేశీ అకౌంట్ల నుంచి భారీ మొత్తంలో డబ్బులు ముట్టాయని తెలంగాణ పోలీసుల దర్యాప్తులో తేలింది. దీంతో మనిలాండరింగ్ జరిగి ఉండొచ్చని ఈడీ యోచిస్తోంది. ఈ నేపథ్యంలో ఈ కేసుపై ఈడీ కూడా విచారణ జరపున్నట్టు తెలుస్తోంది. ఈ కేసుకు సంబంధించిన వివరాల కోసం పోలీసులకు లేఖ రాసినట్టు తెలుస్తోంది.

## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ ఎలా గెలిచిందో
# రేవంత్‌రెడ్డి అంతరాత్మకు తెలుసు

**హైదరాబాద్:** : కేటీఆర్‌జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎలా గెలిచిందో రేవంత్‌రెడ్డి అంతరాత్మకు తెలుసునని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెం ట్ కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. తెలంగాణ భవన్‌లో బుధవా రం జూబ్లీహిల్స్ నియోజకవర్గం లోని ముఖ్య నాయకులు, ఇన్‌చార్జ్‌లతో సమా వేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మాజీ మంత్రులు తన్నీరు హరీశ్‌రావు,




తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యేలు, మాగంటి సునీత హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, కార్యకర్తల కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలకు సంబంధించి చర్చించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. మాగంటి సునీతకు బీఆర్ఎస్ అండగా నిలిచిందన్నారు. సునీతాగోపీనాథ్ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యుల్లా పని చేశారన్నారు. వచ్చే కార్పొరేటర్ ఎన్నికల్లో కార్యకర్తల గెలుపు కోసం కాలికి బలపం కట్టుకొని తిరుగుతామన్నారు. కాంగ్రెస్, బీజేపీ ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడ్డాయని ఆరోపించారు. కర్నాటక నుంచి మనుషులను తీసుకువచ్చి దొంగ ఓట్లు వేయించారన్నారు. షేక్‌పేట, ఎర్రగడ్డలో రిగ్గింగ్‌కు పాల్పడ్డారన్నారు. రాయించి, వేయించుకున్న ఓట్లతో జూబ్లీహిల్స్‌లో గెలిచారన్నారు. విషాదంలో ఉన్న హరీశ్‌రావు అంకితభావంతో పని చేశారని, స్థానిక ఎన్నికలే లక్ష్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో గెలుపు కోసం అందరి కృషి చేద్దామన్నారు. ఎవరికీ ఎలాంటి ఇబ్బంది ఉన్నా పూర్తి అండగా ఉంటామన్నారు. ఎవరికి సమస్య వచ్చినా తెలంగాణ భవన్‌కు రావొచ్చునన్నారు. పూర్తి కాగానే బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు చేపడుతామన్నారు.

## జీహెచ్ఎంసీ ఎన్నికలకు
# జనసేన పార్టీ సిద్ధం

**హైదరాబాద్:** జీహెచ్ఎంసీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు జనసేన పార్టీ(సిద్ధంగా ఉందని ఆ పార్టీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు రాజలింగం అన్నారు. ఈ మేరకు కూకట్‌పల్లి నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో కేపీహెచ్‌బీలో మంగళవారం సమావేశం నిర్వహి ంచారు. పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జి నేమూరి శంకర్‌గౌడ్ హాజరై పార్టీ బలోపేతం, కార్యకర్తల సమీకరణపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రేమ్‌కుమార్, వీర మహిళ చైర్మన్ కావ్య, ప్రధాన కార్యదర్శి దామోదర్‌రెడ్డి పాల్గొన్నారు.



# తారా కళాశాలలో కార్తీక వనభోజన ఉత్సవం

**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లాతారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో ఎకోక్లబ్ ఆధ్వర్యంలో కార్తీక మాస చివరి రోజున పురస్కరించుకొని కార్తిక వనభోజన ఉత్సవాన్ని నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణ తెలిపినారు.ప్రకృతిలో జీవ, జంతు జాలాలు ఒక భాగం అని, ప్రకృతిని మనము కాపాడితే అది మనమే కాపాడుతుందని ప్రకృతిపై నేటి తరానికి అవగాహన కల్పించాలని ఉద్దేశంతో కార్తీక వనభోజన ఉత్సవాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపినారు. వనభోజనాల ద్వారా వ్యక్తుల మధ్య సహకార భావం ఏర్పడడమే కాకుండా ప్రకృతికి వ్యక్తులకు మధ్య ఉండే సంబంధాన్ని అవగాహన చేసుకోవడానికి అవకాశం ఉంటుందని తెలిపినారు. ప్రకృతిలో ఈ వనభోజనాల ద్వారా సంతోషంగా గడపడానికి విద్యార్థులు అధ్యాపకులకు అందరికీ అవకాశం లభించడం చాలా సంతోషంగా ఉందని తెలిపినారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్స్, ఎకో క్లబ్ కన్వీనర్ డాక్టర్





సోఫియా రాణి, ఎన్ఎస్ఎస్ అధికారులు, కళాశాల అధ్యాపక బృందము, ఎన్సిసి అధికారి, ఫిజికల్ డైరెక్టర్ పాల్గొన్నారు.

# తారా కళాశాలలో స్వచ్ఛత ఈ సేవా కార్యక్రమం









**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా సదాశివపేటతారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో ఎన్ఎస్ఎస్ విభాగాలు మరియు ఎన్సిసి ఆధ్వర్యంలో స్వచ్ఛత ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణ తెలిపినారు.కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పర్యావరణంలో కాలుష్యాన్ని తగ్గించడానికి అనేక రకాల కార్యక్రమాలను చేపట్టి నిర్వహిస్తున్నదని, అందులో స్వచ్ఛభారత్ లో భాగంగా స్వచ్ఛతహి సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నదని తెలిపినారు. తారా కళాశాలలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మరియు ఎన్సిసి క్యాడేట్లు రూసా భవనము ముందున్నటువంటి బొటానికల్ గార్డెన్ లో ఉన్న చెత్తాచెదారంను శ్రమదానం ద్వారా తొలగించడం జరిగిందని తెలిపినారు. ఆరోగ్యకరమైన జీవన విధానానికి స్వచ్ఛమైన పరిసరాలు అవసరమని, పరిసరాలలో సమతుల్యాన్ని కాపాడటమే కాకుండా వాటిని పరిశుభ్రంగా ఉంచినప్పుడే ఆరోగ్యకరమైన జీవన విధానము సాధ్యమవుతుందని తెలిపినారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడు అంటు వ్యాధులు ప్రబలవని, ఆరోగ్యకరమైన జీవన విధానం సాధ్యమవుతుందని తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ సదయ కుమార్, డాక్టర్ వాణి, ఎన్సిసి అధికారి డాక్టర్ విజయ, ఫిజికల్ డైరెక్టర్ అశ్విని, అధ్యాపక బృందం, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ఎన్సిసి క్యాడేట్లు తదితరులు పాల్గొన్నారు

# సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి

**- ఈటెల రాజేందర్ ముఖ్య అతిథిగా**

**యూనిటీ మార్చ్- మేరా యువ భారత్.**

**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్ /** మేడ్చల్ జిల్లా కీసర మండలం ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి పురస్కరించుకొని, కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ అధ్వర్యంలో నిర్వహిస్తున్న "యూనిటీ మార్చ్ - మేరా యువ భారత్" కార్యక్రమంలో మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది. ఈ క్రమంలో మేడ్చల్ మల్కాజ్ గిరి కంటెస్టెంట్ ఏనుగు సుదర్శన్ రెడ్డి,నాగారం మున్సిపాలిటీ అద్యక్షులు నాగరాజు యాదవ్,దమ్మాయిగూడ మున్సిపాలిటీ అద్యక్షులు నరేష్ పటేల్, కీసర మండలం అద్యక్షులు బాలరాజు యాదవ్, నాగారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ చంద్రారెడ్డి, మరియు జవహర్ నాగర్ అద్యక్షులు ,ఓబీసీ నాయకులు, జిల్లా, మండల కేంద్ర నాయకులు బారీ సంఖ్యలో హాజరయ్యిడా.




బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం, ఆనంద్‌బాగ్ నుండి సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహం, సర్దార్ పటేల్ నగర్ వరకు యూనిటీ మార్చ్ లో పాల్గొన్నారు. భరత మాత గర్వించే బిడ్డ , భారత దేశ యువకులు ఆదర్శ ప్రాయుడు సర్దార్ వల్లభబాయి పటేల్ . 150 జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ ను స్మరించుకుని ఆయనను ప్రతి ఒక్కరూ మననం చేసుకోవాలి అని నాయకులు అన్నారు.అనేకమంది త్యాగాల ఫలితం మన స్వాతంత్ర దేశం. ఈ దేశాన్ని ఒక్కటిగా చేయడం లో సర్దార్ వల్లభాయ్ పటేల్ కీలక పాత్ర.ఆయన పోరాట ఫలితమే మన భారత దేశం. ఉక్కు మనిషిగా వారి త్యాగాలు మననం చేసుకోవడం మన కర్తవ్యం. అని నాయకులు ఆయనను కొని యాడరు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్ ఓబీసీ జిల్లా అధ్యక్షులు మహేందర్ యాదవ్ , డాక్టర్ బొమ్మ యాదగిరి, అనిల్ గుప్తా, మల్లికార్జున్, శ్రీధర్, శివ కేశవ, తదితరులు పాల్గొన్నారు.

# మిర్పేట్ హెచ్ బి కాలనీ లో ఘనంగా ఇందిరగాంధీ జయంతి వేడుకలు

**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా మీర్పేట్ హెచ్ బి కాలనీ లో స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరగాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఇందిర నగర్ చౌరస్తా ఇందిర గాంధీ విగ్రహం వద్ద జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమం లో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డిశ్రీనివాస్ ముదిరాజ్,రాయని ఉదయ్ కిరణ్, సురేష్ గౌడ్, సురేష్, మల్లికార్జున్, సమయ్య, కిషోర్ మల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు కప్పర సాయి కిరణ్ గౌడ్ నెమలి అనిల్ కుమార్, ఎస్ వి కిట్టు,సినీయర్ నాయకులు మక్తల బాలరాజ్ కోయగూర బాలరాజ్ సురేష్ జెమిలా బేగం పర్వతాలు జానీ భాయ్ ,రాజేష్ శైలజ సోనీ ఉపేందర్ రెడ్డి ఫిరోజ్ అను సునీత గడ్డం వినేష్



యాదవ్ కయూమ్ మల్లేష్, వేణు, వెంకట్ దినేష్, జెమినీ, కృష్ణ నాయక్, అనిల్ గుప్త, గణేష్, వేణు,జైరాజ్, రాజేష్, సునీత, రజిత, ఆకాష్,. జానీ,మరియు పాల్గొన్నారు.



# నాగారం లో నిబంధనలకు విరుద్ధంగా కనకదుర్గ వైన్స్

**- ప్రజనికనికి పెను ప్రమాదం**

**- నాగారం లో నీ కనక దుర్గా వైన్స్ పై ఎక్సైజ్ శాఖ కు ఫిర్యాదు చేసినా జీవన్ రెడ్డి**

**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/**మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ పరిధిలో నీ సత్యనారాయణ కాలనీ లో ఉన్న శ్రీ చైతన్య స్కూల్ కి అతి దగ్గరగా ఉందని, నివాసాల మధ్య మరియు నాగారం ,రాంపల్లి మెయిన్ రోడ్డు ను ఆక్రమించి పార్కింగ్ కు వాడటం పై జీవన్ రెడ్డి మరియు ఇతరులు నాగారం లోని కనక దుర్గా వైన్స్ యజమాని చంద్రారెడ్డి పై ఎక్సైజ్ శాఖ కు ఫిర్యాదు చేయడం జరిగింది. ఫిర్యాదు పై స్పందించినా ఎక్సైజ్ అధికారులు విచారణ చేస్తామని ఫిర్యాదు దారులు ఒక






# మల్లపూర్లో ప్రతి పని పెండింగ్ ఉండకూడదు

**- నెమలి అనిల్ కుమార్**





**కప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్రా మండలం మల్లాపూర్ డివిజన్ మెయిన్ రోడ్లపై గత కొన్ని రోజులుగా పనిచేయని హై మ్యాస్ట్ దీపాల మరమ్మతుల పనులు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి చొరవతో ప్రారంభం అయ్యాయి,ఈ సందర్భంగా మరమ్మతుల పనులను సీనియర్ కాంగ్రెస్ నాయకులు నెమలి అనిల్ కుమార్ పరివేక్షించడం జరిగింది,కార్యక్రమంలో ఎలక్ట్రికల్ డి ఈ రవీంద్ర ,కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తాండ్ర శ్రీకాంత్ రెడ్డి ,సాయిగారు,రఘు గౌడ్ పాల్గొన్నారు.

# అర్థశాస్త్ర అధ్యయనము ద్వారా ఉపాధి అవకాశాలు



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా సదాశివపేటతారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో అర్థశాస్త్ర విభాగం మాత్రమే అర్థశాస్త్రము ఉపాధి అవకాశాలు అనే అంశంపై విస్తరణ ఉపన్యాసాన్ని నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణ తెలిపినారు.తారా ప్రభుత్వ కళాశాలలో అర్థశాస్త్ర విభాగము ఆధ్వర్యములో అర్థశాస్త్రం అభ్యసించడం ద్వారా భవిష్యత్తు ఉపాధి అవకాశాలు ఏ విధంగా ఉంటాయి, ఏ విధంగా స్థిరపడవచ్చును అనే అంశానికి సంబంధించి విస్తృత ఉపన్యాసాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పటాన్చెరువులోని ఏపీజే అబ్దుల్ కలాం డిగ్రీ కళాశాలలో అసోసియేట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న డాక్టర్ వెంకటేశం మాట్లాడుతూ అర్థశాస్త్రాన్ని అధ్యయనం చేసి నైపుణ్యాలను పెంపొందించుకుంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలోని ప్రధానమైన ఆర్థిక విభాగాలలో పుష్కలమైన ఉపాధి అవకాశాలు ఉంటాయని, సామాజిక శాస్త్రాలలో అర్థశాస్త్రానికి ఉన్న ప్రాధాన్యత మరి ఏ శాస్త్రానికి లేదని, కావున అర్థశాస్త్రాన్ని ప్రత్యేక విభాగంగా అధ్యయనం చేసినట్లయితే భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో స్థిరపడవచ్చు అని తెలిపినారు. అనంతరం అర్థశాస్త్రము ద్వారా ఏ ఏ విభాగాలలో ఉపాధి అవకాశాలు ఉంటాయో, ఉన్నత విద్యా అవకాశాలు ఏ విధంగా ఉంటాయో తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల అర్థశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ జగదీశ్వర్, అర్థశాస్త్ర అధ్యాపకురాలు డాక్టర్ అనురాధ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# నశా ముక్త్ భారత్ అభియాన్" కార్యక్రమంలో కమిషనర్ భాస్కర్ రెడ్డి



**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ పరిధిలో నాశముక్త భారత్ అభియాన్ కార్యక్రమం లో భాగంగా, జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల నాగరం విద్యార్థులతో కలిసి మాదక ద్రవ్యాల నివారణపై ప్రతిజ్ఞ చేయబడింది. ఈ కార్యక్రమంలో నాగరం మునిసిపల్ కమిషనర్ ఎస్. భాస్కర్ రెడ్డి, మేనేజర్ బి. నారాయణ రెడ్డి , వార్డు అధికారులతో పాటు యుఎల్బి సిబ్బంది పాల్గొన్నారు. మత్తుమందుల రహిత సమాజ నిర్మాణం వైపు ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు నిర్వహించిన ఈ కార్యక్రమానికి విద్యార్థులు, ఉపాల్గొన్నారు.



# కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ఫిట్నెస్ లేని బస్సు లను సీజ్ చేసినా ఉప్పల్ ఆర్ టి ఓ.





**కప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా జవహర్ నాగర్ మున్సిపాలిటీ లో కృష్ణవేణి టాలెంట్ స్కూలుకు సంబంధించిన విద్యార్థులతో నిండిన బస్సు ప్రమాదవశాత్తు స్టీరింగ్ రాడ్ విరిగింది. ఈ విషయంపై ఆర్ టి ఓ-ఎం వి ఐ ఉప్పల్ కి ఇచ్చిన కంప్లైంట్ కు స్పందించి సరైన పత్రాలు, ఫిట్నెస్ లేని దాదాపు 10 పాఠశాల బస్సులను సీజ్ చేసి జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ కి తరలించారు. సరైనా సమయంనికి స్పందించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## నూతన సి సి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసినా ముప్పు రామారావు కాంగ్రెస్ ప్రెసిడెంట్ దమ్మాయిగూడ





**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్** మేడ్చల్ జిల్లా కీసర మండలం దమ్మాయిగూడ మున్సిపాలిటీ ఈశ్వర సాయి నాగర్ పేస్ 2లో 125మీటర్ల పొడవు, 4మీటర్ల వెడల్పు తో నూతన సి సి రోడ్డు పనులకు దమ్మాయిగూడ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు రామారావు శంకుస్థాపనా చేశారు. ఈ కార్యక్రమం లో కాలనీ వాసులు పాల్గొన్నారు.

## కస్టకాలం లో ఆర్థికంగా చేయూత అందించినా మహేష్ గౌడ్





**కప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్రా మండలం చర్లపల్లి డివిజన్ పరిధిలోని ఐజి కాలనీ కి చెందిన పూస యాదగిరి కాలు విరిగి బాధపడుతున్నాడు. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న బి ఆర్ ఎస్ పార్టీ చర్లపల్లి డివిజన్ ప్రెసిడెంట్ నేమూరి మహేష్ గౌడ్ 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐజి కాలనీ ప్రెసిడెంట్ పర్శు రామ్ ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, సాగర్ గౌడ్, కొండయ్య, యూసఫ్, చిన్న, సాయి తదితరులు పాల్గొన్నారు.

## జల్సాల కోసమే బ్రిలియంట్‌లో చోరీ రూ. 37.05 లక్షలు స్వాధీనం

**మన్సూరాబాద్, నవంబర్ 18:** అబ్దుల్లాపూర్ మెట్ పోలీస్‌స్టేషన్ పరిధి, బాటసింగారంలోని బ్రిలియంట్ ఇంజినీరింగ్ కళాశాలలో అక్టోబర్ 9 అర్ధరాత్రి జరిగిన భారీ నగదు చోరీ కేసును పోలీసులు ఛేదించారు. కేసుతో సంబంధం ఉన్న ఇద్దరు అంతర్రాష్ట్ర దొంగలను అరెస్ట్ చేయగా..ఓ మైనర్‌ను జువైనల్‌ను హోంకు తరలించారు. మరో ముగ్గురు నిందితులు పరారీలో ఉన్నారు. నిందితుల నుంచి రూ. 37.05 లక్షలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎల్బీనగర్ డీసీపీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీసీపీ అనురాధ వివరాలు వెల్లడించారు. గుజరాత్, వలసద్ జిల్లా, పిపరియా గ్రామానికి చెందిన దినేశ్ మోహితే (27), మధ్యప్రదేశ్, కర్గోన్ జిల్లా, రావర్‌కు చెందిన అరుణ్ మోహితే అలియాస్ కలు(18), గుజరాత్, వలసద్ జిల్లా, గోకుల్‌దామ్ ఉమర్‌గావ్‌కు చెందిన రాజ్‌మనోహర్ పవార్(22), మధ్యప్రదేశ్, కర్గోన్ జిల్లా, డొడ్వాన్‌కు చెందిన రితిక్ అలియాస్ రితిక్ మోహితే(24), మహారాష్ట్ర, నాసిక్ జిల్లా, మాలెగావ్‌కు చెందిన విలాస్ చౌహాన్(22)తో పాటు ఓ జువైనల్(16) సమీప బంధువులు. దినేశ్ మోహితే, అరుణ్ మోహితే పాత నేరస్తులు. వారిద్దరు జైలుకు వెళ్లి వచ్చినప్పటికీ వారిలో మార్పు రాలేదు. జల్సాలు చేసేందుకు దొంగతనాలు చేయాలని పథకం వేసుకున్నారు. అక్టోబర్ మొదటి వారంలో దినేశ్ మోహితే, అరుణ్ మోహితే, రాజ్‌మనోహర్ పవార్, రితిక్ మోహితే, విలాస్ చౌహాన్‌తో పాటు మైనర్‌లు కలుసుకున్నారు. హైదరాబాద్‌కు వచ్చి ఇంజినీరగ్ కళాశాలల్లో దొంగతనం చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు. అక్టోబర్ 8న నగరానికి చేరుకున్నారు. నగర శివారుల్లో ఉండే ఇంజినీరింగ్ కాలేజ్‌ల వివరాలను గూగుల్ మ్యాప్‌లో శోధించారు. అక్టోబర్ 9 రాత్రి 9 గంటల సమయంలో నాగోల్‌లోని శ్రేయాస్ ఇంజినీరింగ్ కళాశాల వద్దకు చేరుకుని దొంగతనం చేయాలని చూశారు. సెక్యూరిటీ ఉండటంతో పాటు పరిసరాల్లో జనావా సాలు ఉండటంతో దొంగతనం చేయడం సాధ్యం కాలేదు. తిరిగి మరోసారి గూగుల్‌లో సెర్చ్ చేసి అర్ధరాత్రి వేళ బాటసింగారంలోని బ్రిలియంట్ ఇంజినీరింగ్ కళాశాల వద్దకు చేరుకున్నారు.

## ఝాన్సీ లక్ష్మీబాయి 197వ జయంతి సందర్భంగా ఏబీవీపీ విభాగ్ కన్వీనర్( ఎస్ ఎఫ్ ఎస్) రిషికేష్ గౌడ్ ఆధ్వర్యంలో స్త్రీ శక్తి దివస్

**- ముఖ్య అతిథులుగా పాల్గొన్న సీఐ శ్రీనివాస్ గౌడ్ తదితరులు**






**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ శంకర్ పల్లి శాఖ ఏబివిపి విభాగ్ కన్వీనర్( ఎస్ ఎఫ్ ఎస్) రిషికేష్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో స్థానిక వర్ధన్ సురేందర్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఝాన్సీ లక్ష్మీబాయి 197వ జయంతి సందర్భంగా స్త్రీ శక్తి దివస్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శంకర్ పల్లి సిఐ శ్రీనివాస్ గౌడ్, ప్రధానవక్తగా శివశక్తి సంస్థ జాతీయ ప్రధాన కార్యదర్శి కళ్యాణ్ కుమార్, సూర్య ప్రకాష్, పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ యువత తమ ఆలోచనలు అదుపులో పెట్టుకొని మాదక ద్రవ్యాలకు, వ్యసనాలకు దూరంగా ఉంటూ తమ బంగారు భవిత కోసం పాటుప డాలని సూచించారు. విద్యార్థినీ విద్యార్థులకు అనుకొని అవాంఛనీయ సంఘటన ఎదురైతే ఎవరికి భయం పడకుండా తనకి ఒక మెసేజ్ ద్వారా తమ కష్టాన్ని చెప్పుకోవచ్చు అని అన్నారు. ఈ సందర్భంగా సిఐ తన ఫోన్ నెంబర్ను విద్యార్థులకు ఇవ్వడం జరిగింది. ప్రధాన వక్త కళ్యాణ్ కుమార్ మాట్లాడుతూ చరిత్రలో మాత్రం మూర్తుల విశిష్టతతో పాటుగా వారిని ఆదర్శంగా తీసుకొని తమ భవిష్యత్తును, దేశభవితను ఏ విధంగా నిర్మించాలనేది విద్యార్థులకు వివరించా రు. సూర్య ప్రకాష్, పవన్ కళ్యాణ్ ఏబీవీపీ తో తమ అనుబం ధాన్ని విద్యార్థి అనే దశ, దేశ, రాష్ట్ర భవిష్యత్తుకిఎంత కీలకమో వివరించారు. ఈ కార్యక్రమం కాలేజీ విద్యార్థులతో కోలాహలంగా కొనసాగింది.

## మేడ్చల్ స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరగాంధీ జయంతి వేడుకలు ఘనంగా

**- మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ కౌన్సిలర్ కొడే మహేష్ కురుమ.**





**మేడ్చల్ వాస్తవ తెలంగాణ న్యూస్**
దేశంలో బ్యాంకులను జాతీయం చేసిన ఘనత శ్రీమతి ఇందిరగాంధీ. భారత దేశ మాజీ తొలి మహిళా ప్రధాని ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకొని మేడ్చల్ జిల్లా కేంద్రంలోని మేడ్చల్ పట్టణంలోని ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులర్పించి,తదనంతరం మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి, మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ కౌన్సిలర్ కొడే మహేష్ కురుమ,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా శక్తికి మార్గదర్శిగా నిలిచినా మహోన్నత నాయకురాలు ఇందిరా గాంధీ, పేద బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం ఎన్నో చట్టాలను తెచ్చి వారికీ బాటలు వేసిన ఇందిరా గాంధీ, 108వ జయంతి సందర్భంగా ఈ రోజు దేశ వ్యాప్తంగా వారి సేవలను,ఆ కుటుంబా చేసిన త్యాగాలను గుర్తు చేసుకుంటున్నారు. నాడు కాంగ్రెస్ పార్టీ శ్రీమతి ఇందిరా గాంధీ ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను నేటి తరం ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళ్లాలని,గతంలో ఇందిరమ్మ ఇళ్లతో పేద నిరుపేద కుటుంబాలకు గృహకల్పన కల్పించామని అన్నారు. గతంలో ఇందిరమ్మ పేరుమీద ఏ పథకం ప్రారంభించిన కూడా పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసమే విజయవంతం జరిగిందని అన్నారు. చరిత్రలో సూర్యచంద్రులు ఉన్నంతవరకు ఇందిరాగాంధీ మరియు వారి కుటుంబం చేసిన సేవలు అభివృద్ధి చిరస్థాయిగా నిలుస్థాయని మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ కౌన్సిలర్ కొడే మహేష్ కురుమ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రేగు రాజు కురుమ,మేడ్చల్ నియోజకవర్గ ఏ బ్లాక్ ఎస్ సి సెల్ అధ్యక్షులు పానుగంటి మహేష్ కుమార్,మేడ్చల్ మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లవంగు రాకేష్ వంజరి,ఎల్లంపేట్ మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగరాజు గౌడ్, ఎన్ ఎస్ యూ ఐ అధ్యక్షులు గుండ శ్రీధర్ కురుమ,మేడ్చల్ మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు గోమారం రమణా రెడ్డి, మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ కౌన్సిలర్లు కొడే మహేష్ కురుమ,మర్రి నర్సింహ్మా రెడ్డి, జాకట దేవరాజ్,పెంజర్ల స్వామి యాదవ్,బత్తుల మధుకర్ యాదవ్,మేడ్చల్ మున్సిపాలిటీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చెవిటి ప్రేమలత,ప్రధాన కార్యదర్శి గౌర్లమల్లీశ్వరి,రేణుక,స్వాతి,మేకల రాజశేఖర్ రెడ్డి (బబ్లూ),సల్ల వెంకటేష్ యాదవ్,బర్ల సంతోష్ ముదిరాజ్,చెర్వుకొమ్ము శేఖర్ గౌడ్,పిట్ల లక్ష్మణ్,వేముల రంజిత్ రెడ్డి,కాలేరు శ్రీకాంత్ వంజరి, నడికొప్పు రంజిత్ ముదిరాజ్, నర్సింగ్ రావు,ఎర్ర విజయ్ రావు, టైలర్ రాజు గౌడ్,గణేష్,చెవిటి అవినాష్,వెంకటేష్,రాజబొల్లారం పాష,నాగేష్ గౌడ్ మేడ్చల్ మున్సిపాలిటీ, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 1న పటాన్చెరులో వందేమాతరం 150 వసంతాల సంబురాలు

**- 30 వేల మంది విద్యార్థులతో ఒకే సారి.. ఓకే సమయాన సామూహిక వందేమాతరం గీతాలాపన పూర్తిస్థాయిలో ఏర్పాట్లు..**
**- పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**





**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:** వందేమాతర గీతం రచించి 150 వసంతాలు పూర్తయిన సందర్భంగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు డిసెంబర్ 1న పటాన్చెరు పట్టణంలో 30 వేల మంది విద్యార్థులతో సామూహిక వందేమాతరం గీతాలాపన కార్యక్రమం నిర్వహించబోతున్నట్లు పటాన్చెరువు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం సాయంత్రం పటాన్చెరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వందేమాతరం 150 ఏళ్ల సంబరాలు కార్యక్రమం పై వివిధ శాఖల అధికారులు, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల ప్రిన్సిపాళ్ళు, కరస్పాండెంట్, ఉపాధ్యాయులతో ఎమ్మెల్యే జిఎంఆర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య ఉద్యమానికి నినాదంగా మారిన వందేమాతరం గేయం కేవలం పాట మాత్రమే కాకుండా దేశభక్తి, ఐక్యత, త్యాగం, ధైర్యానికి ప్రతీకగా నిలిచిందని అన్నారు. బంకిమ్ చంద్ర చట్టర్జీ రాసిన ఈ గేయం స్వాతంత్ర్య సమరయోధుల నుంచి పాఠశాల విద్యార్థుల వరకు, తరతరాలను దేశ ప్రేమతో ప్రేరేపించిందని ఉద్ఘాటిం చారు. అదే విధంగా వందేమాతరం మన దేశాన్ని ప్రగతి పథంలో నడిపించే నిత్య చైతన్య గేయమని అన్నారు. వందేమా తరం గేయం రచించి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. డిసెంబర్ 1వ తేదీన పటాన్చెరు పట్టణంలోని నోవాపాన్ పరిశ్రమ సమీపంలోని మైదానంలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు వివిధ సంస్కృతిక కార్యక్రమాలు,. సామూహిక గీతాలాపన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని ప్రతి పాఠశాల, కళాశాలలకు విద్యార్థినీ విద్యార్థులు, అన్ని శాఖల ఉద్యోగులు, పుర ప్రముఖులు,. ప్రజా ప్రతినిధులు, ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొనబోతున్నారని తెలిపారు. కార్యక్రమం సందర్భంగా ఎవరికి ఎటువంటి ఇబ్బం దులు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఈ సమావేశంలో పటాన్చెరు డిఎస్పి ప్రభాకర్, సిఐ వినాయక్ రెడ్డి,. జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, ఎంపీటీవో యాదగిరి, మండల విద్యా శాఖ అధికారులు రాథోడ్, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్రోద్యమంలో బీజేపీ నేత జైలుకు వెళ్లలేదు: జగ్గారెడ్డి

**సంగారెడ్డిలో ఘనంగా ఇందిరాగాంధీ 108వ జయంతి వేడుకలు**
**-పార్టీ శ్రేణులతో కలిసి నివాళులర్పించిన టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి**



**సంగారెడ్డి,వాస్తవ తెలంగాణ న్యూస్:**సంగారెడ్డి పట్టణంలో బుధవారం మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ 108వ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ప్రభుత్వ అతిథి గృహం వద్ద ఉన్న ఇందిరాగాంధీ విగ్రహానికి టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి పార్టీ శ్రేణులతో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ఇందిరాగాంధీకి సంగారెడ్డి మెదక్ జిల్లాలతో ప్రత్యేక అనుబంధం ఉందని గుర్తు చేశారు. మెదక్ పార్లమెంటు నుండి ఎంపీగా గెలిచి ఇందిరాగాంధీ ప్రధాని అయ్యారన్నారు. నాటి మెదక్ జిల్లా కాంగ్రెస్ అగ్రనేతలు రామచంద్రారెడ్డి బాగారెడ్డి ల కోరిక మేరకు ఆమె ఇక్కడి నుంచి ఎంపీగా పోటీ చేసి గెలిచారన్నారు. ఇందిరాగాంధీ హయాంలో ఈ ప్రాంత ప్రజలకు ఉపాధి కల్పించాలని ఉద్యోగ అవకాశాలు పెంపొందించాలని ఉద్దేశంతో సంగారెడ్డి లో ఆర్డినెన్స్ ఫ్యాక్టరీని ఇందిరా గాంధీ కృషితోనే తీసుకురావడం జరిగిందన్నారు. బీడీఎల్, ఇక్రిసాట్ వంటి సంస్థలను తీసుకువచ్చిన ఘనత మాజీ ప్రధాని ఇందిరాగాంధీకే దక్కుతుందన్నారు. దేశంలో ఇందిరాగాంధీ హయాంలో చేపట్టిన సంస్కరణలు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందాయన్నారు. గరీబి హఠా బో నినాదంతో దేశంలోని పేదరికం పారదోలారని గుర్తు చేశారు. భూమిలేని పేదలు రైతులకు భూములు పంచారని, రోటి కపడ ఔర్ మక్కా నినాదంతో పేద ప్రజల స్థితి గతులను మార్చిన గొప్ప వనిత ఇందిరాగాంధీ అని కొనియాడారు. దేశ సేవ కోసం ప్రాణాలు అర్పించిన గొప్ప కుటుంబం ఇందిరా గాంధీ దేనని వారు అందించిన సేవలు ఎంతో అమూల్యమైనవని స్పష్టం చేశారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను అరెస్ట్



హైదరాబాద్, నవంబర్ 19: తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను పోలీసులు అరెస్ట్ చేశారు. సింగరేణి సంస్థలో డిపెండెంట్ ఉద్యోగాలను పునరుద్ధరించడంతోపాటు మెడికల్ బోర్డును వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం నాంపల్లిలోని సింగరేణి భవన్‌ను కల్వకుంట్ల కవితతోపాటు ఆ సంస్థ నేతలు, హెచ్ఎంఎస్ నాయకులు ప్రయత్నించారు. వారి ప్రయత్నాన్ని పోలీసులు అడ్డుకున్నారు. ఇరు వైపులా తోపులాట చోటు చేసుకుంది. స్థానికంగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కల్వకుంట్ల కవితతోపాటు పలువురు నేతలను పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం వారిని నాంపల్లి పోలీస్ స్టేషన్‌కు పోలీసులు తరలించారు. అంతకుముందు జాగృతి అధ్యక్షురాలు కవిత ఆటోలో సింగరేణి భవన్‌కు చేరుకున్నారు. బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన కవిత. తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలిగా కల్వకుంట్ల కవిత.. ప్రజా సమస్యలపై గళం విప్పుతున్నారు. అందుకోసం జనం బాట కార్యక్రమాన్ని ఆమె ఎంచుకున్నారు. నవంబర్ 17వ తేదీ సోమవా రం. సత్తుపల్లిలోని సింగరేణి ఉపరితల బొగ్గు గనులను సందర్శించారు ఈ సంస్థలో డిపెండింగ్ ఉద్యోగాలనూ కాపాడుకోలేని పరిస్థితిలో ఉందన్నారు. మెడికల్ బోర్డు ఏర్పాటు చేసి 54 మందిని ఎంపిక చేస్తే.. ముగ్గురిని మాత్రమే తీసుకుని మిగతా 51 మందిని రద్దు చేశారని విమర్శించారు. సింగరేణి అంశంలో సీఎం రేవంత్ రెడ్డి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఈ సంస్థ కార్మికులపై మాట్లాడడం లేదని విమర్శించారు. సింగరేణిలోని కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని.. వేజ్ బోర్డు ప్రకారం వేతనాలు అందజేయాలని.. ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా కవిత డిమాండ్ చేశారు. సింగరేణి సూపర్ స్పెషాలిటీ వైద్యశాల, కార్మికుల పిల్లలకు పాఠశాలలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సంస్థ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నవంబర్ 19వ తేదీన జాగృతి, హెచ్ఎంఎస్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌ను ముట్టడిస్తామని జాగృతి అధ్యక్షురాలు కవిత ప్రకటించిన విషయం విదితమే. కవిత ప్రకటన నేపథ్యంలో బుధవారం ఉదయం సింగరేణి భవన్ వద్ద భారీగా పోలీసులు మోహరించారు.

# ఊపిరి ఆగకూడదంటే సిగరెట్లు ఆపాలి



హైదరాబాద్ సిటీ: ఊపిరి ఆగకుండా ఉండాలంటే పొగతాగడం ఆపాల్సిందేనని రాచకొండ సీపీ సుధీర్‌బాబు అన్నారు. అంతర్జాతీయ సీఓపీడీ డే సందర్భంగా ఎల్‌బీనగర్ కామినేని ఆస్పత్రిలో మంగళవారం ఏర్పాటు చేసిన అవగాహనా కార్యక్రమంలో సీనియర్ కన్సల్టెంట్ పల్మనాలజిస్ట్ డాక్టర్ రవీందర్ రెడ్డితో కలిసి సీఓపీడీ అవగాహన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ఎక్కువ కాలం పాటు పొగతాగడం వల్ల క్రానిక్ అబ్‌స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్ (సీఓపీడీ) వచ్చే అవకాశముందని, నయం చేయడానికి సాధ్యం కాని ఈ వ్యాధి రాకుండా ఉండాలంటే ధూమపానం మానేయాలని సూచించారు. కామినేని ఆస్పత్రి సీనియర్ పల్మనాలజిస్ట్ డాక్టర్ రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ సీఓపీడీ సాధారణంగా 60 ఏళ్లు దాటిన తర్వాత వచ్చే సమస్య, ఎప్పుడో సిగరెట్‌లు కాల్చి మానేశామనుకున్నా అప్పటికే నష్టం జరిగి ఉండవచ్చని అన్నారు. సిగరెట్‌లు తాగేవారితోపాటు పొగ పొయ్యిల వద్ద పనిచేసేవారికి కూడా ఈ సమస్య వచ్చే అవకాశముందని ఆయన తెలిపారు. సీఓపీడీ సమస్యను వీలైనంత ముందుగా గుర్తిస్తే నష్టాన్ని కొంతవరకైనా తగ్గించే అవకాశముందని అన్నారు. పల్మనరీ ఫంక్షన్ టెస్ట్ ఒకటే మార్గమని, దీనికి రూ. 3వేల వరకు ఖర్చు అవుతుందని,

# రైతులకు భారీ శుభవార్త చెప్పిన మంత్రి తుమ్మల



హైదరాబాద్, నవంబర్ 19:తెలంగాణ రాష్ట్రంలోని పత్తి రైతులు ఎదుర్కొంటున్న కొనుగోళ్ల సమస్యకు తాత్కాలికంగా తెరపడింది. నవంబర్ 17 నుంచి రాష్ట్రంలోని జిన్నింగ్ మిల్లులు కొనుగోళ్లను నిలిపివేసిన నేపథ్యంలో.. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు చేసిన ప్రయత్నాలు సఫలమయ్యాయి. తెలంగాణలో పత్తి కొనుగోళ్లపై ఏర్పడిన ప్రతిష్టంభన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు చర్చలతో తొలగిపోయింది. సీసీఐ, జిన్నింగ్ మిల్లుల వివాదం కారణంగా నిలిచిపోయిన కొనుగోళ్లు నవంబర్ 19 నుంచి తిరిగి ప్రారంభమవుతాయి. కఠిన నిబంధనలు, ఎకరానికి 7 క్వింటాళ్ల కొనుగోలు షరతులపై మిల్లర్లు అభ్యంతరం తెలిపిన విషయం తెలిసిందే. రాష్ట్రంలో 45.85 లక్షల ఎకరాల్లో పత్తి సాగు చేయగా.. 27 లక్షల టన్నుల దిగుబడి వచ్చినట్లు అంచనా వేస్తున్నారు. మంత్రి హామీతో రైతులకు కనీస మద్దతు ధర దక్కనుంది. ఈ చర్చల ఫలితంగా.. నవంబర్ 19 నుంచి పత్తి కొనుగోళ్లు యథావిధిగా ప్రారంభమవుతాయని మంత్రి ప్రకటించారు. సీసీఐ(కాటన్ కార్పొరేషన ఆఫ్ ఇండియా), కాటన్ మిల్లర్స్ అండ్ ట్రేడర్స్ అసోసియేషన్ మధ్య నెలకొన్న వివాదం కారణంగా కొనుగోళ్లు నిలిచిపోయాయి. కపాస్ కిసాన్ యాప్ ద్వారా స్లాట్ బుకింగ్ విధానం, అలాగే ఎకరాకు కేవలం ఏడు క్వింటాళ్లను మాత్రమే కొనుగోలు చేయడం, అన్ని కొనుగోలు కేంద్రాలను ఒకేసారి ప్రారంభించకపోవడం వంటి కఠిన నిబంధనలపై మిల్లర్లు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, సీసీఐ సీఎండీ లలిత్ కుమార్ గుప్తా, జిన్నింగ్ మిల్లర్ల అసోసియేషన్‌తో పలుమార్లు చర్చలు జరిపారు. నవంబర్ 17న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడి, తేమ నిబంధనలు సడలించాలని.. ఎకరానికి 7 క్వింటాళ్ల కొనుగోలు షరతును రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ చర్చల తర్వాత.. నవంబర్ 19 నుంచి పత్తి కొనుగోళ్లు కొనసాగుతాయని.. త్వరలోనే అన్ని జిల్లాలలో జిన్నింగ్ మిల్లులు పూర్తిస్థాయిలో ప్రారంభమవుతాయని మంత్రి తుమ్మల గుడ్ న్యూస్ చెప్పారు. తెలంగాణలో ఈ వానాకాలం సీజన్‌లో పత్తి పంట సాగు విస్తీర్ణం గణనీయంగా ఉంది. రాష్ట్రంలో 45.85 లక్షల ఎకరాల్లో రైతులు పత్తిని సాగు చేశారు. వ్యవసాయ శాఖ అంచనాల ప్రకారం.. సుమారు 27 లక్షల టన్నుల పత్తి దిగుబడి వస్తుందని భావిస్తున్నారు. ఇప్పటివరకు సీసీఐ కేవలం 67 వేల మంది రైతుల నుంచి 1.18 లక్షల టన్నుల పత్తిని మాత్రమే కొనుగోలు చేసింది. కొనుగోళ్లు నిలిచిపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. కొనుగోళ్లను నిలిపివేయడం వెనుక ప్రతిపక్ష నాయకులు రాజకీయాలు చేస్తున్నారని మంత్రి ఆరోపించారు. రైతులు అలాంటి ఉచ్చులో పడొద్దని సూచించారు. జిన్నింగ్ మిల్లర్లకు ప్రభుత్వం తరపున అన్ని సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ నిర్ణయం ద్వారా క్వింటాలుకు కనీస మద్దతు ధర లభించి.. రైతులు నష్టపోకుండా ఉంటారు.

# వనస్థలిపురం సబ్ రిజిస్ట్రార్ సస్పెన్షన్



హైదరాబాద్, నవంబరు18 : వనస్థలిపురం సబ్ రిజిస్ట్రార్ శివశంకర్ పై సస్పెన్షన్ వేటు పడింది. ఓ పార్కు స్థలానికి రిజిస్ట్రేషన్ చేసిన వ్యవహారం లో.. ఆయనపై స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ వేటు వేసింది. కొన్ని నెలల క్రితమే ఇక్కడ పనిచేసిన రాజేశ్ అనే సబ్ రిజిస్ట్రార్ అనిశాకు చిక్కడంతో ఈ స్థానం ఖాళీ అయింది. ఈ క్రమంలో సీనియర్ అసిస్టెంట్ శివశంకర్‌కు సబ్ రిజిస్ట్రార్ ఇన్‌చార్జిగా బాధ్యతలు అప్పగించింది తెలంగాణ ప్రభుత్వం. హయత్‌నగర్ మండలం సాహెబ్‌నగర్ రెవెన్యూ గ్రామ పరిధిలోని 200 సర్వే నంబరులో వివాదానికి కారణమైన ఓ పార్కు స్థలం ఉంది. ఈ ప్రాంతంలో పూర్వకాలంలో ఉన్న లే అవుట్(అనధికారిక) ఆధారంగా రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి. స్థానికులు వివిధ కోర్టులను ఆశ్రయించి అనుమతులు తీసుకుని రిజిస్ట్రేషన్లు చేయించు కుంటున్నారు. ఈ క్రమంలోనే పార్కు ఉన్న ప్రాంతానికి కూడా బై నంబరుతో కొందరు రిజిస్ట్రేషన్‌కు దరఖాస్తు చేయగా.. సబ్ రిజిస్ట్రార్ డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తిచేశారు. ఈ వ్యవహారంపై స్థానికులు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రిజిస్ట్రేషన్ల శాఖ ఇన్‌స్పెక్టర్ జనరల్ రాజీవ్ గాంధీ హనుమంతుకు ఫిర్యాదు చేశారు. పలు డాక్యుమెంట్లకు ఒకే ప్రాంతం ఫొటోలు చూపించినా రిజిస్ట్రేషన్ పూర్తి చేయడం, పార్కు స్థలం ఉన్నట్లు స్థానికులు ఫిర్యాదు చేశారు. అయినా సబ్‌రిజిస్ట్రార్ శివశంకర్ ఉదాసీనంగా వ్యవహరించినట్లు తేలింది. దీంతో స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ అధికారులు విచారణ చేపట్టారు. ఈ నేపథ్యంలోనే వనస్థలిపురం సబ్‌రిజిస్ట్రార్ శివశంకర్ తప్పు ఉందని విచారణలో గుర్తించడంతో సస్పెన్షన్ వేటు వేశారు. స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖలో ఇటీవల అవినీతి నిరోధక శాఖ దాడుల నేపథ్యంలో కార్యాలయాల్లో ఉన్న లోపాలపై ఐజీ రాజీవ్ గాంధీ హనుమంతు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. తెలంగాణ ప్రభుత్వం రిజిస్ట్రేషన్ల శాఖలో కీలక సంస్కరణలు తీసుకొస్తున్నప్పటికీ సంబంధిత ఐజీ రాజీవ్ గాంధీ హనుమంతు అసహనం వ్యక్తం చేసినట్లు వార్తలు వస్తున్నాయి.

# బతుకమ్మ చీరల పంపిణీకి అంతా సిద్ధం



హైదరాబాద్, నవంబర్ 19:తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'ఇందిరమ్మ చీరల పంపిణీ' కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించనున్నారు. దివంగత మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా బుధవారం (నవంబర్ 19) ఈ మహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నారు. ఈ పంపిణీ ద్వారా రాష్ట్రంలోని కోటి మంది మహిళలకు చేనేత వస్త్రాలు అందించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ కార్యక్రమంపై మంత్రి ధనసరి అనసూయ సీతక్క గారితో పాటు ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. అర్హులైన ప్రతీ మహిళకు నాణ్యత విషయంలో ఏమాత్రం రాజీపడకుండా, నాణ్యమైన చీరలను అందించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ కోటి చీరలను పూర్తిగా సిరిసిల్ల చేనేత కార్మికులే తయారు చేస్తున్నారు. ఈ భారీ ఆర్డర్ ద్వారా స్థానిక చేనేత పరిశ్రమకు , కార్మికులకు ఆర్థికంగా భారీ చేయూ త లభించనుంది. పంపిణీ ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా జరిగేలా సాంకేతికతను వినియోగించుకోవాలని, నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు సీఎం సూచించారు. పెద్ద సంఖ్యలో చీరలు ఉత్పత్తి అవుతున్న నేపథ్యంలో. పంపిణీ ప్రక్రియ ఆలస్యం కాకుండా ఉండేందుకు, ముఖ్యమంత్రి దీనిని రెండు దశల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. మొదటి దశలో భాగంగా.. ఇందిరా గాంధీ గారి జయంతి రోజు నుంచి ప్రారంభించి.. డిసెంబరు 9 (తెలంగాణ తల్లి అవతరణ దినోత్సవం) వరకు గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు చీరల పంపిణీ పూర్తి చేయాలి. మిగిలిన పట్టణ ప్రాంతాల్లోని మహిళలకు మార్చి 1 నుంచి మార్చి 8 వరకు చీరల పంపిణీ పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ముఖ్యమంత్రి బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు నెక్లెస్ రోడ్‌లోని ఇందిరా గాంధీ విగ్రహం వద్ద నివాళులు అర్పించిన అనంతరం చీరల పంపిణీని లాంఛనంగా ప్రారంభిస్తారు. అనంతరం సెక్రటేరియట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గ్రామీణ ప్రాంతాల మహిళలతో నేరుగా ముఖాముఖి మాట్లాడనున్నారు. రాష్ట్ర మంత్రు లు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అందరూ ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొనాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ ద్వారా మహిళల గౌరవాన్ని పెంచడంతో పాటు, చేనేత కార్మికులకు నిరంతర ఉపాధి కల్పించడం ప్రభుత్వ లక్ష్యం.

# స్థానిక ఎన్నికల్లో మహిళా ఓట్ల కోసమే ఇందిరమ్మ చీరల పంపిణీ



తుంగతుర్తి, నవంబర్ 19 : కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక ఎన్నికల్లో మహిళల ఓట్లు దండుకోవడానికే ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టిందని బీఆర్ఎస్ పార్టీ తుంగతుర్తి మండలాధ్యక్షుడు తాటికొండ సీతయ్య ఆరోపించారు. బుధవారం మండలంలోని బండరామారంలో విలేకరులతో ఆయన మాట్లాడారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో బతుకమ్మ పండుగకు ప్రతి మహిళకు చీర అందించి వారి కండ్లల్లో ఆనందాన్ని కల్పిస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక ఎన్నికల సందర్భంగా ఎలాంటి పండుగ లేకపోయినా మహిళల పట్ల కపట ప్రేమ చూపిస్తుందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ యెడల మహిళలు వ్యతిరేకత పెంచుకుని కోపంతో ఉన్నారని గ్రహించిన ప్రభుత్వం ఎలాగైనా సర్పంచ్ ఎన్నికల్లో చీరలు పంపిణీ చేసి మహిళల ఓట్లు దండుకుందామనే చూస్తుందన్నారు. కానీ మహిళలు నమ్మే పరిస్థితిలో లేరని స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మహిళలు తగిన బుద్ధి చెప్తారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసిలుగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు.

# వారి వల్లే పార్టీ ఓడిపోయింది బీఆర్ఎస్ కేడర్ సంచలన ఆరోపణలు



హైదరాబాద్, నవంబర్ 19: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఓటమిని చవిచూసింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో జూబ్లీహిల్స్‌లో ఎన్నిక అనివార్యమవగా.. సిట్టింగ్ స్థానాన్ని కైవసం చేసుకునేందుకు గులాబీ పార్టీ తీవ్రంగా ప్రయత్నించింది. బీఆర్ఎస్ అభ్యర్థిగా మాగంటి గోపీనాథ్ సతీమణి సునీతను బరిలో నిలిపింది. సెంటిమెంట్‌తో జూబ్లీహిల్స్ ఎన్నికల్లో గెలవాలని భావించినప్పటికీ ప్రజలు మాత్రం కాంగ్రెస్‌కే పట్టంకట్టారు. ఫలితంగా ఉపఎన్నికలో బీఆర్ఎస్ ఓడిపోయింది. ఈ క్రమంలో ఉప ఎన్నికలో ఓటమికి కారణాలపై జూబ్లీహిల్స్ నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తలు సమావేశమయ్యారు. ఉప ఎన్నికల్లో ఓటమికి కారణాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా బైపోల్స్‌లో ఓటమిపై కార్యకర్తల నుంచి కేటీఆర్ ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. సొంత పార్టీ నాయకుల్లో కొందరు.. కాంగ్రెస్ కోవర్టులుగా పనిచేశారని పలువురు కార్యకర్తలు ఆరోపించారు. సొంత పార్టీ నేతలు సరిగా పనిచేయకపోవడం వలనే బీఆర్ఎస్ ఓడిపోయిం దని గులాబీ కార్యకర్తలు చెప్పుకొచ్చారు. స్థానిక నేతలు, జిల్లాల నుంచి వచ్చిన బీఆర్ఎస్ నేతల మధ్య సమన్వయ లోపం కూడా ఓటమికి కారణమని నేతలకు చెప్పారు. స్థానిక జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ నేతలు బైపోల్స్‌ను పెద్దగా పట్టించుకోలేదని.. నియోజకవర్గంలో ద్వితీయ శ్రేణి నేతలు కరువయ్యారని పార్టీ కార్యకర్తలు తెలిపారు. కాంగ్రెస్ పోల్ మేనేజ్‌మెంట్‌ను ఎదుర్కోలేకపోవటం కూడా ఓటమికి కారణమని సమావేశంలో బీఆర్ఎస్ క్యాడర్ పేర్కొంది.

# శబరిమలలో తెలుగు అయ్యప్ప స్వాములకు ఘోర అవమానం




హైదరాబాద్, నవంబర్ 19:/శబరిమల అయ్యప్ప స్వామి దర్శనానికి వెళ్లిన తెలుగు భక్తులకు అక్కడ ఘోర అవమానం జరిగింది. అక్కడ సెక్యూరిటీగా ఉన్న పోలీసు.. అయ్యప్ప స్వాముల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడం.. దానికి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ కావడంతో తీవ్ర దుమారానికి కారణం అయింది. ఇక ఈ ఘటనపై ఎమ్మెల్యే రాజాసింగ్ తీవ్రంగా స్పందించారు. ఆ పోలీస్ అధికారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలోనే తెలుగు రాష్ట్రాల సీఎంలకు విజ్ఞప్తి చేశారు. కేరళలోని ప్రసిద్ధ శబరిమల ఆలయంలో మకరవిళక్కు పూజల కోసం ఇటీవలె దర్శనాలు ప్రారంభం అయ్యాయి. తెలుగు రాష్ట్రాల నుంచి మాత్రమే కాకుండా దేశవ్యాప్తంగా లక్షలాది మంది అయ్యప్ప స్వాములు, భక్తులు.. శబరిమలకు చేరుకుంటున్నారు. ఈ క్రమంలోనే అక్కడ భారీ ఎత్తున క్యూలైన్లు కిలోమీటర్ల మేర పెరిగిపోయాయి. రద్దీ ఎక్కువగా ఉండటంతో భక్తులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఇక కొత్తగా శబరిమలకు వెళ్లిన వారికి దర్శనాలకు ఎలా వెళ్లాలి.. ఎక్కడ క్యూలైన్లు ఉంటాయి.. ఎటు వైపు నుంచి వెళ్లాలో తెలియక తికమక పడుతున్నారు. ఈ క్రమంలోనే తెలుగు రాష్ట్రాల నుంచి వెళ్లిన భక్తులకు శబరిమలలో తీవ్ర అవమానకర సంఘటన ఎదురైంది. ఈ ఘటనపై స్పందించిన గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన కొందరు అయ్యప్ప స్వాములు.. తాజాగా శబరిమలకు వెళ్లగా.. దర్శనం కోసం క్యూలైన్ ఎక్కడ అని అడిగినందుకు అక్కడ ఉన్న ఓ కేరళ పోలీస్ అధికారి అసభ్య చేష్టలకు దిగాడు. తన ప్యాంట్ జిప్ ఓపెన్ చేసి అసభ్యకరంగా సైగలు చేసినట్లు ఆ అయ్యప్ప స్వాములు తీవ్ర ఆరోపణలు చేశారు. ఇక ఆ పోలీస్ అధికారి చేసిన సైగలకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొట్టడంతో తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో ఆ పోలీస్ అధికారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని పెద్ద ఎత్తున నెటిజన్లు డిమాండ్ చేస్తున్నారు. మరోవైపు.. శబరిమల యాత్రలో తెలుగు రాష్ట్రాల నుంచి వెళ్లిన స్వాములతో అక్కడి పోలీసులు అసభ్యంగా ప్రవర్తించారని వస్తున్న వార్తలు, వీడియోల ఎమ్మెల్యే రాజాసింగ్ తీవ్రంగా మండిపడ్డారు. శబరిమల అయ్యప్పను దర్శించుకోవడానికి అయ్యప్ప స్వాములు వస్తే.. వారితో పోలీసులు ఇలా దురుసుగా వ్యవహరించడం అంగీకరించే విషయం కాదని తీవ్ర విమర్శలు గుప్పించారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన అయ్యప్ప స్వాములతో అనుచితంగా ప్రవర్తించిన కేరళ పోలీసుపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని రాజీ సింగ్ డిమాండ్ చేశారు. ప్రత్యేక కోఆర్డినేటర్ నియామకంపై సీఎంలకు రాజాసింగ్ విజ్ఞప్తిప్రతీ సంవత్సరం కేరళలో జరిగే మండల, మకరవిళక్కు పూజల కోసం దేశవ్యాప్తంగానే కాకుండా.. తెలుగు రాష్ట్రాల నుంచి అనేక మంది భక్తులు శబరిమలకు వెళ్తున్న నేపథ్యంలో.. వారికి అన్ని సౌకర్యాలు, మార్గదర్శనం అందించేందుకు ప్రత్యేకంగా ఒక కో ఆర్డినేటర్‌ని నియమించాలని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రులు రేవంత్ రెడ్డి, నారా చంద్రబాబు నాయుడుకు ఎమ్మెల్యే రాజాసింగ్ విజ్ఞప్తి చేశారు. భక్తుల సమస్యలు పరిష్కరించేందుకు.. శబరిమలలో భాషకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు వారికి సహాయ పడేందుకు ఈ కోఆర్డినేటర్ ఎంతో అవసరమని ఈ సందర్భంగా రాజాసింగ్ తెలిపారు.

# కమీషన్ల కోసమే ఉమామహేశ్వర రిజర్వాయర్



నాగర్ కర్నూల్ :కాంగ్రెస్ నాయకులు కమీషన్లకు కక్కుర్తిపడి ఉమామహేశ్వర రిజర్వాయర్ ను నిర్మించేందుకు ప్రయత్నిస్తున్నారని బల్మూరు రైతులు ఆరోపించారు. భూముల జోలికి వస్తే ఖబర్దారని రైతులు హెచ్చరించారు . కాంగ్రెస్ ప్రభుత్వానికి పంట బోనస్ ఇవ్వడానికి మొఖం లేదు కానీ రిజర్వాయర్ కడతారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. నాగర్ కర్నూల్ జిల్లా బల్మూరు మండలంలో ఉమామహేశ్వర రిజర్వాయర్ కోసం ప్రభుత్వం బలవంతంగా భూసేకరణ చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఆంజనేయస్వామి గుడి నుంచి తహసీల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి కార్యాలయం ఎదుట బైఠాయించి ధర్నా చేపట్టారు. ఎన్నికల సమయంలో ఆలయం ఎదుట హామీలిచ్చి రిజర్వాయర్‌ను కట్టమని చెప్పినా నాయకులే నేడు రైతులకు అవసరం లేని రిజర్వాయర్ నిర్మించేందుకు బలవంతంగా భూములు లాక్కోవాలని చూస్తే సహించబోమని అన్నారు. కాంట్రాక్టర్లు, రాజకీయ నాయకులు, ఇంజినీర్లను బతికించడానికి ప్రాజెక్టును కడుతున్నారని విమర్శించారు. ప్రాజెక్టు జోలికి రావొద్దని కోరారు. ప్రజాభిప్రాయ సేకరణ జరపాలని, రిజర్వాయర్ కోసం విలువైన మా భూములు ఇచ్చే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. ప్రజాస్వామిక దేశంలో రాజరీక పాలన సాగదని హెచ్చరించారు.

# న్యాయ విచారణ జరపాల్సిందే సీపీఎం డిమాండ్



**విజయవాడ, నవంబర్ 19:** అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి ఏజెన్సీలో నిన్న, ఈరోజు జరిగిన వరుస ఎన్‌కౌంటర్లపై న్యాయ విచారణ జరపాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. మావోయిస్టులను ముందుగానే నిర్బంధించి, అరెస్టు చేసి కోర్టు ముందు ఉంచే అవకాశం ఉన్నప్పటికీ పోలీసులు అన్యాయంగా బూటకపు ఎన్‌కౌంటర్ చేశారని వార్తలు వచ్చాయన్నారు. చట్ట విరుద్ధమైన బూటకపు ఎన్‌కౌంటర్లను సీపీఎం ఖండిస్తుందని తెలిపారు. విజయవాడ, ఏలూరు, కాకినాడ వంటి నగరాల్లో పోలీసులు దాడులు చేసి 50 మందికి పైగా మావోయిస్టులు, వారి అనుయాయులను నిర్బంధించారన్నారు.వివిధ చోట్ల నిర్బంధించబడిన వీరిని వెంటనే సంబంధిత న్యాయ స్థానాల ముందుంచాలని కోరారు. అమాయక గిరిజనులను మావోయిస్టులకు సహకరిస్తున్నారని, మిలిషియాగా పనిచేస్తున్నారని పోలీసులు వివిధ రూపాల్లో వేధిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయన్నారు. వేధింపులను, నిర్బంధాన్ని వెంటనే నిలిపివేయాలనిసీపీఎం నేత శ్రీనివాసరావు డిమాండ్ చేశారు.కాగా.. రాష్ట్రంలోని వివిధ జిల్లాలో పట్టుబడ్డ 50 మంది మావోయిస్టులను పోలీసులు కోర్టులో హాజరుపర్చారు. వైద్య పరీక్షల అనంతరం వారందరినీ పోలీసులు న్యాయమూర్తి ముందు ఉంచారు. వీరికి కోర్టు రిమాండ్ విధించింది. నిన్న అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లిలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావో అగ్రనేత హిడ్మా, ఐదుగురు మావోయిస్టులు మరణించారు. అలాగే కూడా అదే ప్రాంతంలో ఎన్‌కౌంటర్ జరుగగా... కీలక నేతలు హతమైన విషయం తెలిసిందే.

# హిడ్మాను పోలీసులు పట్టుకొని చంపేశారు



పోలీస్ ఎన్‌కౌంటర్లో నిన్న మృతి చెందిన మావోయిస్ట్ నేత హిడ్మాను పోలీసులు పట్టుకొని చంపేశారని మావోయిస్టు మాజీ కేంద్ర కమిటీ సభ్యుడు జంపన్న ఆరోపించారు. ఈ అంశంపై జంపన్న ఏబీఎన్ తో మాట్లాడారు. మావోయిస్టు పార్టీలో కేంద్ర కమిటీలో తాను 17 ఏళ్ళ పాటు పని చేశానని, మావోయిస్టు పార్టీ ఇప్పుడు పూర్తిగా క్షీణించిందని ఆయన అన్నారు.భద్రత దళాలకు ఇన్‌ఫార్మార్ వ్యవస్థ గతం కంటే భారీగా పెరిగిందని, మరో వైపు మావోయిస్టులకంటే పోలీసులకు టెక్నాలజీ, అత్యాధునిక ఆయుధాలు ఉన్నాయని జంపన్న చెప్పారు. 'హిడ్మాను పోలీసులు పట్టుకొని చంపేశారు.. ఇది బూటకపు ఎన్‌కౌంటర్. ఎదురు కాల్పులు జరిగినట్లు ఎక్కడా ఆనవాళ్లు లేవు. ఏపీలో ఎవరినైనా చంపాలనుకుంటే అంతమంది మావోయిస్టులు యాక్షన్ చేయరు. ఏదైనా టార్గెట్‌లో యాక్షన్ చేయాలి అంటే ఐదు మందికి మించి ఉండరు. పదుల సంఖ్యలో యాక్షన్ అనేది పార్టీ అనుమతించదు. ఈ ఎపిసోడ్‌లో మధ్యవర్తిత్వం చేసిన వారు మోసం చేసినట్లు కనిపిస్తుంది.' అని జంపన్న వ్యాఖ్యానించారు.'పార్టీలో హిడ్మాకు మంచి గుర్తింపు ఉంది. యాక్షన్ చేయడంలో హిడ్మా దిట్ట. నేను కేంద్ర కమిటీలో ఉన్న సమయంలో పలు సందర్భాల్లో హిడ్మాతో నాకు పరిచయం ఉంది. హిడ్మా యాక్షన్లో ఉన్నాడు అంటే.. సక్సెస్ చేసుకొనే వస్తాడు అనే నమ్మకం పార్టీలో ఉంది. యాక్షన్ చేయాలి అంటే ఒక వ్యక్తి నిర్ణయం ఉండదు. పార్టీ నాయకత్వం నిర్ణయం ప్రకారమే యాక్షన్ చేయాల్సి ఉంటుంది. మావోయిస్టులు అడవుల్లో ఉండి ప్రాణాలు కోల్పోకండి.' అని జంపన్న మావోలకు హితవు పలికారు.'పోలీసులు ముందు లొంగిపోవడం అవమాన కరం ఏమి కాదు.. ప్రజల్లో ఉండి ప్రజలకోసం పోరాటం చేయొచ్చు.. ప్రాణాలతో ఉండడం చాలా ముఖ్యం. హిడ్మా తరువాత మావోయిస్టు పార్టీ కనుమరుగైందనేది నేను నమ్మను. ఇక కేంద్ర కమిటీలో దేవ్ జీ , గణపతి, పల్లా రాజిరెడ్డి, గణేష్, సాగర్, జనార్దన్ తోపాటు ఇంకా కేంద్ర కమిటీలో ఉన్నారు. ఛత్తీస్ ఘడ్, మహారాష్ట్ర, బీహార్, మధ్య ప్రదేశ్‌లో ఇంకా మావోయిస్టులు సాయుధ పోరాటం చేస్తున్నారు.' అని జంపన్న తన అభిప్రాయాల్ని పంచుకున్నారు.

# ఏసీబీ కోర్టు ముందు లొంగిపోవాలంటూ మద్యం స్కాం నిందితులకు హైకోర్టు ఆదేశం




**అమరావతి, నవంబర్ 19:** ఏపీలోని మద్యం కుంభకోణం కేసులో రిటైర్డ్ ఐఏఎస్ ధనుంజయ్ రెడ్డి, మాజీ సీఎం వైఎస్ జగన్ ఓఎస్డీ కృష్ణమోహన్ రెడ్డితోపాటు బాలాజీ గోవిందప్పలకు డిఫాల్ట్ బెయిల్ మంజూరు చేస్తూ ఏసీబీ కోర్టు జారీ చేసిన ఉత్తర్వులను రద్దు చేయాలని సీఐడీ వేసిన పిటిషన్‌ను బుధవారం ఏపీ హైకోర్టు విచారించింది. అందుకు పాక్షికంగా హైకోర్టు అనుమతించింది. నవంబర్ 26వ తేదీలోగా ఏసీబీ కోర్టు ముందు సరెండర్ కావాలని వారికి స్పష్టం చేసింది. రెగ్యులర్ బెయిల్ దాఖలు చేసుకొనేందుకు వారికి అనుమతి ఇచ్చింది. ప్రస్తుత ఉత్తర్వులతో సంబంధం లేకుండా మెరిట్స్ ఆధారంగా బెయిల్ పిటిషన్లపై విచారణ జరపాలని ఏసీబీ కోర్టుకు ఏపీ హైకోర్టు స్పష్టం చేసింది. ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది.జగన్ ప్రభుత్వ హయాంలో జరిగిన మద్యం కుంభకోణంపై చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్)తో విచారణ జరపాలని ఉత్తర్వులు జారీ చేసింది. దాదాపు రూ. 3500 కోట్ల మేర మద్యం కుంభకోణం జరిగినట్లు ఈ దర్యాప్తులో తెలింది. ఈ స్కాంలో భారీగా అరెస్టులు జరిగాయి. ఈ స్కాంలో భారీగా నగదు పొందిన కీలక సూత్రధారి రాజ్ కసిరెడ్డి.. హైదరాబాద్‌తోపాటు వివిధ ప్రాంతాల్లో ఆస్తులు కూడబెట్టాడు. వాటిని సైతం ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది.ఇక ఈ విచారణలో అతడు వెల్లడించిన అంశాలు ఆధారంగా పలువురిని పోలీసులు అరెస్ట్ చేశారు. వారిలో ఏ 31గా ధనుంజయ్ రెడ్డి, ఏ 32గా కృష్ణమోహన్ రెడ్డితోపాటు ఏ 33గా బాలాజీ గోవిందప్ప ఉన్నారు. ఈ ఏడాది సెప్టెంబర్ మొదటి వారంలో ఈ ముగ్గురికి ఏసీబీ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఏసీబీ కోర్టు జారీ చేసిన ఆ ఉత్తర్వులను రద్దు చేయాలంటూ ఏపీ హైకోర్టులో సీఐడీ పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై విచారణ జరిపిన కోర్టు పైవిధంగా ఉత్తర్వులు జారీ చేసింది.

# బాబా చూపిన బాటలోనే నడుద్దాం



**శ్రీ సత్యసాయి జిల్లా , నవంబర్ 19:** భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతజయంతి మహోత్సవాల సందర్భంగా హిల్ వ్యూ స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్ ప్రసంగించారు. మనుషుల్లో ప్రేమ ఉన్నంత వరకు సత్యసాయి బాబా మన మధ్యే ఉంటారన్నారు. ఇక్కడకు వచ్చినపుడల్లా బంగారూ అని బాబా పిలచినట్లుగా అనిపిస్తుందని సత్యసాయి బాబాను స్మరించుకున్నారు. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా చూపిన బాటలో మనమంతా నడవాలన్నారు. ప్రపంచస్థాయి ప్రమాణాలతో సత్యసాయి ట్రస్ట్ విద్య, వైద్య సేవలు అందిస్తోందని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.కాగా.. సత్యసాయి శత జయంతి ఉత్సవాలకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హాజరయ్యారు. ముందుగా సాయి కుల్వంత్ హాల్‌లో సత్యసాయి మహా సమాధిని దర్శించుకున్నారు. అనంతరం హిల్ వ్యూ స్టేడియంలో ఏర్పాటు చేసిన జయంతి ఉత్సవాల్లో మోదీ పాల్గొన్నారు. ఈ ఉత్సవాలకు సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో పాటు సచిన్ టెండూల్కర్, ఐశ్వర్యా రాయ్ బచ్చన్ పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ఉత్సవాల్లో భాగంగా బాబా జీవితం, బోధనలు, సేవల స్మారకార్థంగా రూపొందించిన రూ.100 నాణెం, 4 తపాలా బిళ్లలను మోదీ ఆవిష్కరించారు. వీవీఐపీల రాక సందర్భంగా పుట్టపర్తితో భద్రతను కట్టుదిట్టం చేశారు.

# 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లే లక్ష్యం



**కృష్ణా జిల్లా, నవంబర్ 19:** జిల్లాలో మంత్రి నాదెండ్ల మనోహర్ పర్యటించారు. మంత్రి కొల్లు రవీంద్రతో కలిసి మచిలీపట్నంలో ధాన్యం సేకరణను నాదెండ్ల పరిశీలించారు. సుల్తానగరం లోని సీతారామాంజనేయ రైస్ మిల్లును సందర్శించారు. ధాన్యం మిల్లింగ్, లోడింగ్ ను పరిశీలించి అధికారులకు మంత్రి నాదెండ్ల మనోహర్ పలు సూచనలు చేశారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో ముమ్మరంగా ధాన్యం కొనుగోళ్లు చేస్తున్నామని తెలిపారు. 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు.4 వేల రైతు సహాయ కేంద్రాల ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నామన్నారు. 17 వేల మంది సిబ్బంది ధాన్యం కొనుగోళ్లలో సేవలు అందిస్తున్నారని చెప్పారు. 30 వేల ట్రాన్స్ పోర్ట్ వెహికల్స్‌ను వినియోగిస్తున్నామని.. 6.50 కోట్ల గోనె సంచులను అందుబాటులో ఉంచామన్నారు. కృష్ణా జిల్లాలో ఇప్పటి వరకు 38 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. రైతుల్లో నమ్మకం కలిగే విధంగా 4 గంటల్లోనే చెల్లింపులు చేస్తున్నామన్నారు.దీని వల్ల రైతులను దళారీ వ్యవస్థను కాపాడగలుగుతున్నామని వెల్లడించారు. అకాల వర్షాల బారి నుంచి ధాన్యాన్ని కాపాడుకునేందుకు టార్పాలిన్లు కూడా అందుబాటులోకి తెచ్చామన్నారు. రైతు ఆరుగాలం కష్టించి పండించిన ప్రతి గింజను కొనుగోలు చేసేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు.

# మద్యం కుంభకోణంలో కీలక పరిణామం



**అమరావతి, నవంబర్ 19:** వైసీపీ హయాంలో జరిగిన మద్యం కుంభకోణంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. లిక్కర్ స్కాంలో నిందితుల ఆస్తుల అటాచ్‌మెంట్ ప్రక్రియకు సర్కార్ అంగీకారం తెలిపింది. కీలక నిందితుడైన వైసీపీ నేత చెవిరెడ్డి భాస్కరరెడ్డి కుటుంబ ఆస్తుల అటాచ్‌మెంట్‌కు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఈ స్కాంలో చెవిరెడ్డి కుటుంబం కమిషన్లు, కిక్ బ్యాక్‌లు తీసుకుని భారీగా ఆస్తులు కూడబెట్టినట్లు సిట్ తేల్చింది. సిట్ దర్యాప్తు నివేదిక, విన్నపం మేరకు చెవిరెడ్డి ఆస్తుల అటాచ్‌మెంట్‌కు అనుమతిస్తూ సర్కార్ నిర్ణయం తీసుకుంది. చెవిరెడ్డి భాస్కర రెడ్డి, ఆయన కుమారుడు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, పేరిట ఉన్న ఆస్తుల అటాచ్‌మెంట్‌కు ఆదేశాలు జారీ అయ్యాయి. కెవీఎస్ ఇన్ ఫ్రా ఎండీగా ఉన్న చెవిరెడ్డి లక్ష్మీకాంతమ్మ అలియాస్ లక్ష్మి పేరిట ఆస్తులతో పాటు.. సీఎంఆర్ ఇన్ ఫ్రా పేరిట చెవిరెడ్డి మరో కుమారుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి పేరిట ఉన్న ఆస్తులను అటాచ్‌మెంట్ చేయనున్నారు.మద్యం కుంభకోణం అక్రమాలతో చెవిరెడ్డి కుటుంబం రూ.63. 72 కోట్లకు పైగా ఆస్తులను కూడబెట్టారని దర్యాప్తులో వెల్లడైంది. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఆస్తుల విలువను కేవలం 8 కోట్ల 85 లక్షల 47 వేల 693గా తగ్గించారని సిట్ పేర్కొంది. రూ.54 కోట్ల 87 లక్షల 17 వేల 107 కంటే ఎక్కువ మొత్తాన్ని ఉద్దేశపూర్వకంగా దాచిపెట్టారని సిట్ అధికారులు తేల్చారు. చెవిరెడ్డి కుటుంబం రూ.54.87 కోట్లపైగా మొత్తాన్ని లెక్కల్లో చూపకుండా బ్లాక్ మనీగా మలచినట్లు గుర్తించింది. తిరుపతి జిల్లా చంద్రగిరి, రేణిగుంట, తిరుపతి రూరల్, తొట్టంబేడు జాయింట్ రిజిస్ట్రార్ల వద్ద రిజస్ట్రేషన్ చేసినట్లు బయటపడింది.నెల్లూరు జిల్లా గూడూరు, పొదలకూరు జాయింట్ సబ్ రిజిస్ట్రార్ల వద్ద రిజిస్ట్రరైన ఆస్తుల అటాచ్‌మెంట్‌కు ప్రభుత్వం ఆదేశించింది. చిత్తూరు జిల్లా పుత్తూరు జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో నిందితుడు చెవిరెడ్డి కుటుంబం పేర్లతో రిజిస్ట్రేషన్ అయినట్లు సిట్ గుర్తించారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని చెవిరెడ్డి కుటుంబం మోసపూరిత భూ లావాదేవీలు భారీగా చేసినట్లు సిట్ నిర్ధారించింది. వెండోడు లోని అరబిందో ఫార్మాకు కేవీఎస్ ఇన్‌ఫ్రా ద్వారా 263.28 ఎకరాల భూమి కొనుగోలు, అమ్మకంలో మోసం జరిగినట్లు నిర్ధారణ అయ్యింది. తక్కువ సమయంలోనే భూమి విలువలను అసాధారణంగా పెంచి నల్లధనాన్ని తెల్లగా మార్చారని సిట్ నివేదించింది. ఈ లావాదేవీల ద్వారానే కేవీఎస్ ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ రూ.13.3 కోట్ల బ్లాక్ మనీని వైట్ మనీగా మార్చారని తేల్చింది. మద్యం కుంభకోణం నుంచి కమిషన్లు, కిక్ బ్యాక్‌లతో చెవిరెడ్డి కుటుంబం భారీగా స్థిర, చర ఆస్తులను కూడబెట్టారని దర్యాప్తులో బయటపడింది.అవినీతి నిరోధక చట్టం, క్రిమినల్ లా లోని పలు సెక్షన్ల ప్రకారం అటాచ్‌మెంట్‌కు అనుమతించాలని ప్రభుత్వాన్ని సిట్ కోరింది. ఆస్తుల అటాచ్‌మెంట్‌కు విజయవాడ కోర్టులో దరఖాస్తు చేసేందుకు అనుమతిస్తూ ప్రభుత్వం ఆదేశాలిచ్చింది. తదుపరి చర్యలు తీసుకోవాలని డీజీపీని సర్కార్ ఆదేశించింది. ఈ మేరకు ముఖ్యకార్యదర్శి కుమార్ విశ్వజిత్ ఉత్తర్వులు జారీ చేశారు.

# ఆనంద్ మహీంద్రా ట్వీట్‌కు ఏపీ సీఎం రీట్వీట్



**అమరావతి, నవంబర్ 19:** సోషల్ మీడియా ఎక్స్‌లో ఆనంద్ మహీంద్రా చేసిన ట్వీట్‌కు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు స్పందించారు. ఆనంద్ జీ మంచి మాటలకు ధన్యవాదాలు అంటూ రీట్వీట్ చేశారు ముఖ్యమంత్రి. భారత్ గొప్ప మార్పు దిశగా ముందడుగు వేస్తోందని తాను విశ్వసిస్తున్నట్టు చెప్పారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తల కోసం సరికొత్త దారులను పాలసీ రూపకల్పనల ద్వారా చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందంటూ చంద్రబాబు రీట్వీట్ చేశారు. అంతకముందు.. టెక్ దిగ్గజం ఆనంద్ మహీంద్రా.. చంద్రబా బుపై ప్రశంసలు కురిపించారు. ప్రకృతిలో నిలువరించలేని బలం కలిగిన వ్యక్తి ఈ మనిషి అంటూ సీఎంను ఉద్దేశించి ఎక్స్ వేదికగా కొనియాడారు. దశాబ్దాలుగా తాను కేవలం అభివృద్ధినే చూడటం లేదని, పాలసీలను కూడా వినూత్నంగా రూపొందించడం గమనిస్తున్నానని పేర్కొన్నారు. ఆయన తన సామర్థ్యాన్ని పెంపొందించుకోవడమే కాకుండా, తన చుట్టూ ఉన్నవారి సామర్థ్యాన్నీ పెంచగలడంటూ విశాఖ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్ వీడియోలో ఆనంద్ మహీంద్రా చంద్రబాబును ఉద్దేశించి అన్నారు. దీనికి ప్రతిగా తాజాగా ఏపీ సీఎం రీట్వీట్ చేశారు.

# చరిత్రలో ఇదే ప్రథమం మావోల అరెస్ట్‌పై ఏడీజీ



**విజయవాడ, నవంబర్ 19:** మారేడుమిల్లిలో ఎన్‌కౌంటర్, ఏపీలోని ఐదు జిల్లాల్లో పట్టుబడిన మావోయిస్టులకు సంబంధించిన వివరాలను అడిషనల్ డీజీ మహేష్ చంద్ర లడ్డామీడియాకు వివరించారు. మారేడుమిల్లిలో ఎన్‌కౌంటర్, ఏపీలో ఐదు జిల్లాలో పట్టుబడిన మావోయిస్టులకు సంబంధం చిన వివరాలను అడిషనల్ డీజీ మహేష్ చంద్ర లడ్డా మీడియాకు వివరించారు. అంతేకాకుండా ఈరోజు కూడా ఏజెన్సీలో నక్సల్స్, పోలీసులకు మధ్య కాల్పులు జరిగినట్లు తెలిపారు. ఉదయం ఏడు గంటల సమయంలో ఏజెన్సీలో కాల్పులు జరిగాయని.. ఏడుగురు నక్సలైట్స్ చనిపోయారని తెలిపారు. వీరిలో నలుగురు పురుషులు, ముగ్గురు మహిళలు ఉన్నారన్నారు.వారిని పూర్తిగా గుర్తించాల్సి ఉందని చెప్పారు. మారేడుమిల్లిలో నిన్న జరిగిన ఎన్‌కౌంటర్ ప్రాంతానికి ఐదు కిలోమీటర్ల దూరంలో ఈరోజు ఎన్‌కౌంటర్ జరిగినట్లు వెల్లడించారు. చనిపోయిన వారిలో జ్యోగారావు అలియాస్ టెక్ శంకర్ ఒక్కరినే గుర్తించామని తెలిపారు. శ్రీకాకుళానికి చెందిన జ్యోగారావు పదేళ్లుగా మావోగా ఉన్నారని. ఇతర సమాచారాన్ని త్వరలోనే వెల్లడిస్తామని ఏడీజీ తెలిపారు.ఏడీజీ ఇంకా మాట్లాడుతూ. ఛత్తీస్‌గఢ్ నుంచి ఏపీకి రావాలని మావోయిస్టులు ప్రయత్నం చేస్తున్నారన్నారు. నిఘా వర్గాలు వారి కదలికలపై ప్రత్యేక దృష్టి పెట్టారని అన్నారు. నవంబరు 17న కీలకమైన ఆపరేషన్ చేపట్టామని.. నిన్న మారేడుమిల్లిలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు అగ్రనేత హిడ్మా, మరో ఐదుగురు ఎన్ కౌంటర్‌లో చనిపోయినట్లు చెప్పారు. వాళ్ల నుంచి సేకరించిన సమాచారంతో ఎక్కడెక్కడ మావోయిస్టులు ఉన్నారని దృష్టి పెట్టామని అడిషనల్ డీజీ వెల్లడించారు. ఎన్టీఆర్, కృష్ణా, కాకినాడ, కోనసీమ, ఏలూరు జిల్లాల నుంచి యాభై మంది మావోయిస్టులను పట్టుకున్నట్లు తెలిపారు. ఎక్కడా ఎవరికీ ప్రమాదం జరగకుండా ఆపరేషన్ పూర్తి చేశామన్నారు.రాష్ట్ర చరిత్రలో ఇంతమంది కీలక వ్యక్తులను పట్టుకోవడం ఇదే ప్రథమమన్నారు. కేంద్ర, రాష్ట్ర, ఏరియా, కమిటీ సభ్యులు, ప్లాటూన్ టీంలను పట్టుకున్నట్లు తెలిపారు. వారిని నుంచి వెపన్స్ 45, 272 రౌండ్స్, రెండు మ్యాగజైన్, 750 గ్రాముల వైర్, ఇతర సామాగ్రిని స్వాధీనం చేసుకున్నామన్నారు. తమ ఫీల్డ్ సిబ్బంది ప్రణాళిక ప్రకారం ఆపరేషన్ పూర్తి చేశారన్నారని.. ఇందులో పాల్గొన్న వారందరికీ అభినందనలు తెలియజేశారు. ఇంటిలిజెన్స్ విభాగం ఈ విషయంలో బాగా పని చేసిందని కొనియాడారు. ముందే సమాచారం వచ్చినప్పటికీ వారిపై నిఘా పెట్టామని.. వారి ఆలోచనలు, కార్యకలాపాలను గమనించినట్లు వివరించారు.అన్నీ సెట్ చేసుకున్నాక ఒకేసారి వారందరినీ పట్టుకున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కొంతమంది ఇటీవల సరెండర్ అయ్యారని.. వాళ్ల ద్వారా సమాచారం వెళితే ఇబ్బందులు ఉంటాయని మావోలు భావించారన్నారు. అందుకే కొన్ని రోజులు షెల్టర్ తీసుకునేందుకు ఏపీలో పలు ప్రాంతాలను ఎంచుకున్నారనట్లు చెప్పుకొచ్చారు. మళ్లీ సమయం చూసి వాళ్ల ప్రాంతాలకు వెళ్లాలని నిర్ణయించుకున్నారని. మావోల మూవ్‌మెంట్, ప్లాన్లపై ఇతర సమాచారం లేదన్నారు. హిడ్మాను పట్టుకున్నాక చంపామనే ప్రచారంలో నిజం లేదని అడిషనల్ డీజీ మహేష్ చంద్ర లడ్డా స్పష్టం చేశారు.

# చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి బిగ్ షాక్



**అమరావతి, నవంబర్ 19:** వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కి బిగ్ షాక్ తగిలింది. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుటుంబ సభ్యుల ఆస్తుల జప్తునకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. వైసీపీ హయాంలో జరిగిన మద్యం కుంభకోణం కేసులో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి నిందితుడిగా ఉన్నారు. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డితో పాటుగా ఆయన తనయుడు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి కూడా ఏపీ లిక్కర్ స్కామ్‌లో ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. మరోవైపు మద్యం కుంభకోణంపై విచారణ జరుపుతున్న ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) నిందితుల ఆస్తులను జప్తు చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుటుంబసభ్యుల ఆస్తుల జప్తునకు సిట్ అనుమతి కోరగా.. ఏపీ ప్రభుత్వం ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, మోహిత్ రెడ్డి, హర్షిత్ రెడ్డి, చెవిరెడ్డి లక్ష్మి పేరిట ఉన్న ఆస్తులను జప్తు చేయాలని ఆదేశాలు జారీ చేసింది.మరోవైపు మద్యం కుంభకోణంపై విచారణ జరుపతున్న ప్రత్యేక దర్యాప్తు బృందం కమీషన్ల ద్వారా చెవిరెడ్డి కుటుంబం అక్రమంగా ఆస్తులు కూడబెట్టినట్లు గుర్తించింది. సుమారుగా రూ.54 కోట్లను బ్లాక్ మనీగా మార్చినట్లు తేల్చింది. ఈ నేపథ్యంలోనే చెవిరెడ్డి కుటుంబం ఆస్తుల జప్తునకు ప్రభుత్వాన్ని అనుమతి కోరగా.. ప్రభుత్వం తాజాగా ఆదేశాలు జారీ చేసింది. తర్వాతి చర్యలు తీసుకోవాలని డీజీపీని ఆదేశిస్తూ ఏపీ హోం శాఖ ముఖ్య కార్యదర్శి విశ్వజిత్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో చిత్తూరు, తిరుపతి, నెల్లూరు జిల్లాల్లోని చెవిరెడ్డి కుటుంబానికి ఉన్న పలు ఆస్తులు జప్తు చేసే అవకాశాలు ఉన్నాం యి. ఏపీ మద్యం కుంభకోణంలో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఏ38గా, చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఏ39గా ఉన్నారు.మరోవైపు మద్యం కుంభకోణం కేసులో నిందితుల ఆస్తులను జప్తు చేసేందుకు విజయవాడ ఏసీబీ కోర్టు ప్రత్యేక దర్యాప్తు బృందానికి ఇటీవల అనుమతి ఇచ్చింది. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న 11 మంది నిందితుల ఆస్తులు జప్తు చేసేందుకు నవంబర్ నెల ప్రారంభంలో ఏసీబీ కోర్టు అనుమతి ఇచ్చింది. దీంతో సిట్ అధికారులు నిందితుల ఆస్తులు జప్తు చేసే పనిలో పడ్డారు. ఇందులో భాగంగానే చెవిరెడ్డి కుటుంబం ఆస్తుల జప్తు కోసం అనుమతి కోరగా.. ప్రభుత్వం అందుకు అనుమతి ఇచ్చింది.

# జేడీయూ శాసనసభా పక్ష నేతగా నితీశ్ ఎన్నిక

**పాట్నా:** జనతా దళ్ యునైటెడ్ శాసనసభా పక్ష నేతగా ఆ పార్టీ చీఫ్ నితీశ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పాట్నాలో బుధవారంనాడు జరిగిన పార్టీ అంతర్గత సమావేశంలో నితీశ్ ఎన్నిక జరిగింది. దీంతో ఈరోజు సాయంత్రం ఎన్డీయే నేతగా నితీశ్ ఎన్నికయ్యేందుకు మార్గం సుగమమైంది. నితీశ్ నాయకత్వంలో కొత్త ప్రభుత్వం ఈనెల 20న ప్రమాణస్వీకారం చేయనున్నట్టు పార్టీ నేతలు తెలిపారు.గవర్నర్‌ను కలుసుకోనున్న నితీశ్‌నితీశ్ కుమార్ బుధవారం సాయంత్రం గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్‌ను కలుసుకునే అవకాశం ఉంది. కొత్త ప్రభుత్వం ఏర్పాటు ప్రక్రియను ప్రారంభించాల్సిందిగా గవర్నర్‌కు ఆయన విజ్ఞప్తి చేయనున్నారు. ఎన్డీయే నేతల మద్దతు లేఖను కూడా గవర్నర్‌కు అందజేస్తారు.పదవసారి ముఖ్యమంత్రిగానితీశ్ కుమార్ రికార్డు స్థాయిలో 10వ సారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. పాట్నాలోని గాంధీ మైదానంలో 20వ తేదీ మధ్యాహ్నం 11.30



గంటలకు ప్రమాణస్వీకారం ఉంటుంది. ఈ కార్యక్రమ సన్నాహకాలను నితీశ్ మంగళవారంనాడు స్వయంగా సమీక్షించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, పలువురు కేంద్ర మంత్రులు, ఎన్డీయే పాలిత ప్రాంతాల ముఖ్యమంత్రులు ఈ ప్రమాణస్వీకారోత్సవానికి హాజరవుతున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర రాజధానిలోనూ, గాంధీ మైదాన్ చుట్టూ భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు.ఎన్డీయే కూటమి ఇటీవల వెలువడిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో 243 స్థానాలకు 202 సీట్లు గెలిచి భారీ విజయాన్ని నమోదు చేసుకుంది. మహాగఠ్‌బంధన్ 35 స్థానాలకే పరిమితమైంది. ఎన్డీయే కూటమిలోని బీజేపీ 89 సీట్లు, జేడీయూ 85 సీట్లు, ఎల్‌జేపీఆర్‌వీ 19, హెఏఎంఎస్ 5, ఆర్ఎల్ఎం 4 సీట్లు గెలుచుకున్నాయి. మహాకూటమిలోని ఆర్జేడీ 25 సీట్లు, కాంగ్రెస్ 6, సీపీఐఎంఎల్ 2, ఐఐపీ 1, సీపీఎం 1 స్థానం గెలుచుకున్నాయి. స్వతంత్రంగా పోటీ చేసిన ఏఐఎంఐఎం 5, బీఎస్పీ ఒక సీటు గెలుచుకున్నాయి.

# ఏం చేస్తారో తెలియదు కోవైలో అన్నీ గెలవాల్సిందే

**చెన్నై:** వచ్చే యేడాది జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కోయంబత్తూరు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో డీఎంకే కూటమి అభ్యర్థులే గెలవాలని, ఆ దిశగా నియోజకవర్గాల ఇన్‌చార్జులు గట్టిగా ప్రయత్నించాలని ఆ పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి స్టాలిన్ ఆదేశించారు. అసెంబ్లీ ఎన్నికలను పురస్కరించుకుని స్టాలిన్ జూలై నుంచి 'ఉడన్ పిరప్పే వా' పేరుతో నియోజకవర్గాల ఇన్‌ఛార్జులతో ముఖాముఖి సమావేశాలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఆయన 80 నియోజక వర్గాల నేతలతో సమావేశమయ్యారు.ఈ నేపథ్యంలో మంగళవారం ఉదయం డీఎంకే ప్రధాన కార్యాలయం అన్నా అరివాలయంలో కోయంబత్తూరు జిల్లాలోని సూలూరు, కినత్తుకడవు, వాల్పారై నియోజకవర్గాల ఇన్‌ఛార్జులతో వరుసగా సమావేశమయ్యారు. ఆయా నియోజకవర్గాల్లో డీఎంకే లేదా దాని మిత్రపక్షాల్లో ఏ పార్టీ అభ్యర్థిని నిలబెడితే సులువుగా గెలుస్తారో సూచించాలని, డీఎంకే తరఫున పోటీ చేయడానికి అంగబలం, ఆర్థిక బలం



కలిగిన అభ్యర్థులుంటే తమకు ప్రతిపాదనలు పంపాలని స్టాలిన్ కోరారు. అదే సమయంలో కోయంబత్తూరు జిల్లా పార్టీ ఇన్‌ఛార్జిగా ఉన్న మాజీ మంత్రి సెంథిల్ బాలాజీ జిల్లా అంతటా అన్ని నియోజకవర్గాల్లో డీఎంకే కూటమి అభ్యర్థుల విజయానికి ప్రణాళికలు, వ్యూహరచన రూపొందించుకుని ఇంటింటి ప్రచారానికి వెళ్ళాలని ఆదేశించారు. ఎట్టి పరిస్థితులలో ఆ జిల్లాలో ప్రత్యర్థి పార్టీల అభ్యర్థులెవరూ గెలువకుండా చూడాలని స్టాలిన్ కోరారు.ప్రధాని మోదీకి సీఎం లేఖరాష్ట్రంలో రైతుల సంక్షేమం దృష్ట్యా వరిలో తేమశాతాన్ని 17 నుండి 22 శాతంగా పెంచాలని కోరుతూ ప్రధాని నరేంద్రమోదీకి ముఖ్యమంత్రి స్టాలిన్ మంగళవారం ఓ లేఖ రాశారు. రాష్ట్రంలో ఎన్నడూ లేనంతగా ధాన్యం దిగుబడి వచ్చిందని, ప్రస్తుతం వర్షాల వల్ల ప్రభుత్వ గోదాముల్లో ఉన్న వరిలో తేమ శాతం పెరుగుతూనే ఉంటుందని, ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకుని 22 శాతం తేమ కలిగిన ధాన్యం కొనుగోలు చేసేందుకు అనుమతి ఇవ్వాలని ఆయన ప్రధాని మోదీకి విజ్ఞప్తి చేశారు.

# ఢిల్లీ వెళ్లినా మార్పులు లేనట్టేనా

**బెంగళూరు:** రాష్ట్ర రాజకీయాల్లో పెను సంచలనాలు ఉంటాయని, ఎటువంటి నిర్ణయమైనా జరగవచ్చునని రాష్ట్ర పార్టీ నాయకులు భావించారు. అందుకు అనుగుణంగానే కొన్ని పరిణామాలు చోటుచేసుకున్నాయి. 15న ఢిల్లీ వెళ్లి మంత్రివర్గ విస్తరణకు అనుమతులు తీసుకొస్తానని స్వయానా సీఎం సిద్దరామయ్య రెండువారాలక్రితమే ప్రకటించారు. మరికొందరు ఇదే ముహూర్తమని డీసీఎం డీకే శివకుమార్‌కు కీలకమైన పదవి సాధ్యమవుతుందన్నారు. ఇలా మలుపులు తిరిగాయి. మూడురోజులపాటు సీఎం, డీసీఎంలు ఢిల్లీలో ఉండడంతో వివాదం మరింత రచ్చే అయ్యింది. క్షణంలో ఎటువంటి సంచలన నిర్ణయమైనా బహిరంగం కావచ్చునని భావించారు. ఇలా మూడురోజులపాటు సాగిన ఉత్కంఠకు తెరపడింది. 15న సీఎం సిద్దరామయ్యఢిల్లీ వెళ్లి ఒంటరిగా రాహుల్‌గాంధీని కలిశారు. కాసేపటికే డీసీఎం డీకే శివకుమార్ కూడా ఢిల్లీ చేరుకున్నారు. రాహుల్‌గాంధీ నేరుగా సిద్దరామయ్యను మళ్లెప్పుడు వస్తారు, అగ్రనేతలు ఖర్గే, కేసీ వేణుగోపాల్‌తో చర్చించాలని సూచించారు. సోమవారం ప్రధానమంత్రితో



అపాయింట్‌మెంట్ ఉందని, ఢిల్లీలో అందుబాటులో ఉంటానని రాహుల్‌గాంధీకి వివరించారు.దీంతో ఖర్గే తీసుకునే నిర్ణయం అమలవుతుందని భావించారు. ఈలోగా మూడు రోజులు ఢిల్లీలోనే గడిపిన డీకే శివకుమార్, ఆయన సోదరుడు డీకే సురేశ్‌లు ఖర్గేను కలిశారు. సోమవారం ఢిల్లీ వెళ్లిన ముఖ్యమంత్రి తొలుత ప్రధానితో కలసి, ఆ తర్వాత రాత్రి మల్లికార్జున ఖర్గేను భేటీ అయ్యారు. సుదీర్ఘంగా చర్చలు జరిపారు. ప్రధానంగా రాహుల్‌గాంధీ సూచించిన అంశాలను ప్రస్తావించినట్టు తెలిసింది. ప్రస్తుతానికి ఎటువంటి చర్యలు వద్దంటూ సున్నితంగా ఖర్గే తిరస్కరించినట్టు తెలుస్తోంది.దీన్నిబట్టి ప్రస్తుతానికి మంత్రివర్గ ప్రక్షాళన, విస్తరణ వంటి అన్ని అంశాలకు తెరపడినట్టు అయ్యింది. ఒకవేళ అధిష్ఠానం అంగీకరించినా మరో 15రోజుల్లో బెళగావిలో శాసనసభ శీతాకాల సమావేశాలు ఉన్నందున ఆ తర్వాతనే విస్తరణ చేయాలని ఆలోచించారు. రాష్ట్రంలో రెండున్నరేళ్ల కాంగ్రెస్ పాలన ముగుస్తున్న తరుణంలో ఎటువంటిమార్పులు, సంచలనాలు లేవని అధిష్ఠానం తేల్చేసింది.

# గ్యాంగ్‌స్టర్ అన్మోల్ బిష్ణోయ్‌ను భారత్‌కు తీసుకొచ్చిన ఎన్ఐఏ

**న్యూ ఢిల్లీ :**ఎన్‌సీపీ నేత బాబా సిద్ధిఖీ హత్య కేసులో కీలక నిందితుడైన అన్మో ల్ బిష్ణోయ్‌ను అమెరికా డిపోర్ట్ చేయగా, అతనిని ఎన్ఐఏ అధి ారులు భారత్‌కు తీసుకొచ్చారు. అతనితోపాటు మరో 199 మం దిని కూడా అమెరికా డిపోర్ట్ చేసింది. వారిలో ఇద్దరు పంజాబ్ మోస్ట్ వాంటెడ్ జాబితా ఉండగా, మరో 197 మంది అమెరి కాలో అక్రమంగా నివసిస్తున్నవారు కావడం గమనార్హం. బుధవా రం మధ్యాహ్నం దిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమా నాశ్రయంలో, వీరిని తీసుకొచ్చిన ఫ్లైట్ ల్యాండ్ అయ్యిందని అధికా రులు తెలిపారు.అమెరికా నుంచి తీసుకొచ్చిన గ్యాంగ్ స్టర్ అన్మోల్ బిష్ణోయ్‌ను దిల్లీలోని పటియాలా హౌస్ కోర్టులో హాజరు పరుస్తారని సమాచారం. వాస్తవానికి గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ తమ్ముడే ఈ అన్మోల్‌బిష్ణోయ్ గతేడాది ఏప్రిల్ నెలలో బాలీవుడ్ నటుడు సల్మాన్ ఖాన్ ఇంటి వద్ద కాల్పులకు బాధ్యత వహిస్తూ స్వయంగా ఇతనే సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టడం గమనార్హం. దీనితో ముంబయి పోలీసులు ఇతనిపై లుకౌట్ నోటీసులు జారీ చేశారు.అన్మోల్ బిష్ణోయ్ చాలా కేసుల్లో కీలక నిందితుడిగా ఉన్నాడు. 2022లో ప్రముఖ పంజాబీ గాయకుడు సిద్ధూ మూసేవాలా హత్య కేసులో కూడా ఇతను అభియోగాలు ఎదుర్కొంటున్నాడు. అయితే మూసేవాలా హత్యకు కొన్ని రోజుల ముందు అన్మోల్ నకిలీ పత్రాలు ఉపయోగించి దేశం దాటి




వెల్లాడని నిఘా వర్గాలు గుర్తించాయి. అతనిపై వివిధ ప్రాంతాల్లో దాదాపు 20 వరకు కేసులు నమోదు అయ్యాయి. అతని గురించి సమాచారం ఇచ్చిన వారికి జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) రూ.10 లక్షల రివార్డు కూడా ప్రకటించడం గమనార్హం.అన్మోల్ బిష్ణోయ్ విదేశాల్లోనూ క్రిమినల్ కార్యకలాపాలు నిర్వహించేవాడు. అక్కడ నుంచే ఆజ్ఞలు ఇస్తూ, తన అనుచరులతో భారత్‌లో పలు క్రైమ్స్ చేయించినట్లు పోలీసులు గుర్తించారు. అందుకే అతడిని భారత్‌కు రప్పించేందుకు ముంబయి పోలీసులు ముమ్మర ప్రయత్నాలు చేశారు. ఈ నేపథ్యంలోనే గతేడాది అన్మోల్ అమెరికా పోలీసులకు చిక్కాడు. దీనితో అతనిని అప్పగించాలని ఎన్ఐఏ అధికారులు అమెరికాలోని ఎఫ్‌బీఐ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోంల్యాండ్ సెక్యూరిటీలతో సంప్రదింపులు జరిపారు. దీనితో అమెరికా అన్మోల్ బిష్ణోయ్‌ను డిపోర్ట్ చేసింది.ఉగ్రవాద సంస్థల జాబితాలోకి బిష్ణోయ్ గ్యాంగ్‌అంతకు ముందు ఇటీవలె భయం, భయానక వాతావరణం సృష్టిస్తోందంటూ లారెన్స్ బిష్ణోయ్ గ్యాం గ్‌ను ఉగ్రవాద సంస్థల జాబితాలో చేర్చింది కెన డా ప్రభుత్వం. తమ దేశంలో హింస, ఉగ్రవాద చర్యలకు స్థానం లేదని కెనడా ప్రభుత్వం విడుదల చేసిన ఓ ప్రకటనలో వెల్లడించింది. ముఖ్యంగా నిర్దిష్ట వర్గాలను లక్ష్యంగా చేసుకొని భయం, బెదిరి ంపు వాతావరణాన్ని సృష్టించే కార్యకలాపాలకు తమ దేశంలో చోటులేదని పేర్కొంది. భారత జాతీయ భద్రతా సలహాదారు(ఎన్ఎస్ఏ) అజీత్ దోభాల్ ఇటీవల కెనడా ఎన్ఎస్ఏ నథాలీ డ్రౌయిన్‌తో విస్తృత సంప్రదింపులు చేపట్టారు. ఈ క్రమంలో బిష్ణోయ్ గ్యాంగ్‌పై కెనడా ఉగ్రముద్ర వేశారు. అయితే ఈ నిర్ణయంతో కెనడాలోని బిష్ణోయ్ గ్యాంగ్‌కు చెందిన ఆస్తులు, వాహనాలు, స్థలాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకునే అవకాశం ఉంది. ఉగ్రవాద కార్యక్రమాలకు నిధుల సేకరణ, వివిధ నేరాలకు సంబంధించిన కేసుల్లో బిష్ణోయ్ ముఠా సభ్యులను విచారణతో పాటు ముఠా సభ్యులపై ఆ దేశ పోలీసులు నిఘా ఉంచనున్నారు.

# ట్రిబ్యునల్స్ చట్టంపై సుప్రీంకోర్టు బెంచ్ తీర్పు

**న్యూ ఢిల్లీ:** ట్రిబ్యునల్స్ సంస్కరణల చట్టం-2021లోని పలు కీలక నిబంధనలను సుప్రీంకోర్టు బుధవారం కొట్టివేసింది. ఇవన్నీ ట్రిబ్యునళ్లలో సభ్యుల నియామకాలు, పదవీకాలాలు, పదవీ నిబంధనలతో ముడిపడిన నిబంధనలు కావడం గమనార్హం. ఆయా రూల్స్‌లో స్వల్ప మార్పులతో కేంద్ర ప్రభుత్వం కొత్త రూల్స్‌ను తీసుకొచ్చినందున, పాత రూల్స్‌ను కొట్టివేశామని దేశ సర్వోన్నత న్యాయస్థానం వెల్లడించింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ బీఆర్ గవాయ్, న్యాయమూర్తి జస్టిస్ కే వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం ఈమేరకు తీర్పు ఇచ్చింది. తాము కొట్టివేసిన 'ట్రిబ్యునల్స్ సంస్కరణల చట్టం-2021'లోని నిబంధనలు అధికారాల విభజన సూత్రాలకు, న్యాయవ్యవస్థ స్వతంత్రతకు విఘాతం కలిగించేలా ఉన్నాయని బెంచ్ వ్యాఖ్యానించింది. అలాంటి రూల్స్‌ను ట్రిబ్యునల్స్ చట్టంలో తిరిగి చేర్చకూడదని పేర్కొంది.ట్రిబ్యునల్స్‌లోని పెండింగ్ కేసులపై కీలక వ్యాఖ్య"వివిధ ట్రిబ్యునల్స్‌లో పెండింగ్‌లో ఉన్న



కేసుల పరిష్కారం బాధ్యత కేవలం న్యాయవ్యవస్థదే కాదు. ఈ బాధ్యతను ప్రభుత్వంలోని ఇతర విభాగాలు కూడా పంచుకోవాల్సిన అవసరం ఉంది. ట్రిబ్యునల్స్ సంస్కరణల చట్టంలోని పలు నిబంధనలను గతంలో పలు తీర్పుల సందర్భంగా సుప్రీంకోర్టు కొట్టివేసింది. దీంతో శాసనబద్ధ మార్గంలో ఆయా నిబంధనల్లో పార్లమెంటు మార్పులు,చేర్పులు చేసింది. సుప్రీంకోర్టు కొట్టివేసిన పాత నిబంధనల్లో మార్పులు చేసి, కొత్త నిబంధనలను కేంద్ర సర్కారు అమల్లోకి తీసుకొచ్చింది. ఆ రెండి ంటిని పోల్చి చూశాకే, ట్రిబ్యునల్స్ సంస్కరణల చట్టం-2021లో ఉన్న ఆచరణ యోగ్యం కాని, రాజ్యాంగబద్ధంకాని పాత నిబం ధనలను ఇప్పుడు కొట్టివేశాం" అని సుప్రీంకోర్టు సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ వెల్లడించారు.ఆ ట్రిబ్యునళ్లలో పదవీ కాలాలపై కొత్త ఆదేశాలుఆదాయపు పన్ను అప్పీళ్ల ట్రిబ్యునల్ (ఐటీఏటీ), కస్టమ్స్, ఎక్సైజ్, సర్వీస్ ట్యాక్స్ అప్పీళ్ల ట్రిబ్యునల్ (సీఈఎస్టీఏటీ)లలో ఉన్న సభ్యులు 62 ఏళ్ల వరకు కొనసాగొచ్చని గతంలో ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు పునరుద్ధరించింది. అయితే ఆయా ట్రిబ్యునళ్ల ఛైర్‌పర్సన్లు లేదా అధ్యక్షులు 65 ఏళ్లు నిండే వరకు పదవుల్లో కంటిన్యూ కావచ్చని తెలిపింది.

# ఢిల్లీలో కాలుష్య నియంత్రణకు చర్యలు వేగవంతం చేస్తాం




**ఢిల్లీ, నవంబరు18:** ఢిల్లీలో నెలకొన్న కాలుష్యం పై ఆ రాష్ట్ర పర్యావరణ శాఖ మంత్రి మంజిందర్ సింగ్ సిర్సా స్పందించారు. ఢిల్లీ కాలుష్యంపై తమ ప్రభుత్వం వేగంగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. రోడ్లపై పేరుకుపోయే దుమ్ము, వాహనాల కాలుష్యాన్ని పరిష్కరించడానికి త్వరితగతిన చర్యలు చేపట్టామని వివరించారు. ఇందులో భాగంగా ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో హాట్‌స్పాట్‌లను గుర్తించామని చెప్పుకొచ్చారు. బుధవారం ఢిల్లీ వేదికగా మీడియాతో మాట్లాడారు మంత్రి మంజిందర్ సింగ్ సిర్సా.ఢిల్లీలో దాదాపు 62 హాట్‌స్పాట్‌లను గుర్తించామని పేర్కొన్నారు. వాటిని ఆపగలిగితే, కాలుష్యం మరింత తగ్గుతుందని వివరించారు. ఈ నేపథ్యంలో ఢిల్లీ ప్రజలకు కీలక విజ్ఞప్తి చేశారు. అందరం కలిసి కాలుష్యంపై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఇది ఢిల్లీ ప్రభుత్వం కాలుష్యంపై చేస్తున్న యుద్ధమని చెప్పుకొచ్చారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలిని అందించడానికి.. ఈ యుద్ధంలో పోరాడటానికి ప్రజలు తమతో కలిసి రావాలని కోరారు. కాలుష్య కారకాలపై తమ ప్రభుత్వం అన్వేషణ చేస్తోందని మంత్రి మంజిందర్ సింగ్ సిర్సా పేర్కొన్నారు.

# ఈడీ కస్టడీకి అల్-ఫలాహ్ యూనివర్సిటీ ఛైర్మన్




**ఢిల్లీ:** ఎర్రకోట పేలుళ్లల్లో కీలకంగా నిలిచిన ఫరీదాబాద్ అల్-ఫలాహ్ యూనివర్సిటీ చుట్టూ ఉచ్చు బిగుస్తోంది. ఆ సంస్థ ఛైర్మన్ జావద్ అహ్మద్ సిద్ధిఖీని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద సిద్ధిఖీని ఈడీ అరెస్ట్ చేసింది. మంగళవారం అరెస్ట్ చేసిన సిద్ధిఖీని ఈ రోజు సాకేత్ కోర్టులో ఈడీ హాజరు పరిచింది .మనీ లాండరింగ్ కేసులో విచారణ నిమిత్తం 13 రోజుల పాటు సిద్ధిఖీని ఈడీ కస్టడీకి అప్పగించడానికి కోర్టు అనుమతించింది. ఫీజుల రూపంలో వసూలు చేసిన రూ. 415 కోట్లు మొత్తాన్ని నకిలీ అకౌంట్ల ద్వారా హవాలా మార్గంలో సిద్ధిఖీ మళ్లించినట్లు ఈడీ గుర్తించింది. సిద్ధిఖీ నివాసంలో ఈడీ సోదాలు నిర్వహించి కీలక పత్రాలు స్వాధీనం చేసుకుంది. నిధుల మళ్లింపు, మనీలాండరింగ్?కు పాల్పడినట్లు నిర్ధారించుకుంది. అలాగే అక్రిడిటేషన్ లేకున్నా ఉన్నట్లుగా విద్యార్థులను తప్పుదారి పట్టించినట్లు గుర్తించిన ఈడీ ఈ విషయంపై కూడా విచారించనుందఢిల్లీ పేలుళ్ళకు సంబంధించి ఇప్పటి వరకు అరెస్ట్ అయిన ఉగ్రవాదులు అందరూ అల్ ఫలాహ్ యూనివర్శిటీకి చెందినవారే ఢిల్లీ ఎర్రకోట పేలుళ్లల్లో ఇప్పటి వరకు 15 మంది మృతి చెందారు. ఇంకా కొంత మంది ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. యావత్ దేశాన్ని కుదిపేసిన ఈ ఘటనను ఉగ్రదాడిగా ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం, కేసు విచారణను జాతీయ దర్యాప్తు సంస్థ ఎన్ఐఏకి అప్పగించింది.

# డిప్యూటీ సీఎంలుగా సామ్రాట్ చౌదరి, విజయ్ కుమార్

**పాట్నా:** నితీశ్ కుమార్ మంత్రివర్గంలో ఉప ముఖ్యమంత్రులుగా ఉన్న బీజేపీ నేతలు సామ్రాట్ చౌదరి, విజయ్ కుమార్ సిన్హా తిరిగి కొత్త ప్రభుత్వంలో అదే పదవుల్లో కొనసాగనున్నారు. పాట్నాలో బుధవారం ఉదయం జరిగిన బీజేపీ లెజిస్లేచర్ పార్టీ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. గురువారంనాడు జరిగే ఎన్డీయే ప్రభుత్వ ప్రమాణస్వీకారంలో సామ్రాట్ చౌదరి, విజయ్ కుమార్ సిన్హా తిరిగి డిప్యూటీ సీఎంలుగా ప్రమాణం స్వీకారం చేస్తారు.జేడీయూ ఎల్పీ నేతగా నితీశ్మరోవైపు, జేడీయూ లెజిస్లేచర్ పార్టీ నేతగా నితీశ్ కుమార్ ఎన్నికయ్యారు. పాట్నాలో బుధవారం జరిగిన జేడీయూ



ఎమ్మెల్యేల సమావేశంలో నితీశ్‌ను ఏకగ్రీవంగా తమ నేతగా ఎన్నుకున్నారు. దీంతో ఎన్డీయే నేతగా నితీశ్ ఎన్నికకు మార్గం సుగమమైంది. ఈనెల 20న ప్రమాణస్వీకారానికి ఏర్పాట్లు జరుగుతుండగా, గవర్నర్ ఆరిఫ్ అహ్మద్ ఖాన్‌ను నీతీశ్ కలుసుకుని కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించాల్సిందిగా కోరనున్నారు. ఎన్డీయే మద్దతు లేఖలను కూడా అందజేస్తారు.ముహూర్తం ఖరారుమరోవైపు, నితీశ్ ప్రమాణస్వీకార కార్యక్రమానికి భారీ ఎత్తున ఏర్పాట్లు జరుగుతున్నాయి. పాట్నాలోని గాంధీ మైదానంలో 20వ తేదీ మధ్యాహ్నం 11.30 గంటలకు ప్రమాణస్వీకారం ఉంటుంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, పలువురు కేంద్ర మంత్రులు, ఎన్డీయే పాలిత ప్రాంతాల ముఖ్యమంత్రులు ఈ ప్రమాణస్వీకారోత్సవానికి హాజరవుతున్నారు.

# హిందూ మహిళలు విల్లు రాయాలి

**న్యూ ఢిల్లీ :** దేశంలో హిందూ మహిళల ఆస్తులపై గత కొన్నేళ్లుగా వివాదాలు చోటుచేసుకుంటున్నాయి. హిందూ మహిళ ఆస్తి కోసం పుట్టింటివారు, అత్తింటి వారు కోర్టు మెట్లు ఎక్కుతున్న ఘటనలు అనేకం జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు తాజాగా కీలక వ్యాఖ్యలు చేసింది.



మహిళలు తమ మరణానంతరం ఆస్తిపై వివాదం లేకుండా ఉండాలంటే.. వారు బతికి ఉండగానే ఆస్తి ఎవరికి చెందాలనే విషయంలో స్పష్టంగా వీలునామా రాయాలని సూచించింది.మహిళకు పిల్లలు లేకపోతే ప్రస్తుత హిందూ వారసత్వ చట్టం ప్రకారం ఆమె ఆస్తి మొదటగా భర్త కుటుంబానికి వెళ్లే అవకాశం ఉంటుందని కోర్టు గుర్తుచేసింది. కానీ చాలా సందర్భాల్లో ఆస్తి విషయమై మహిళ పుట్టింటి వాళ్లకు, అత్తింటి వారికి మధ్య వివాదాలు చెలరేగుతున్నాయని పేర్కొంది. వివాహానంతరం మహిళ గోత్రం మారుతుందన్న సంప్రదాయ అంశాన్ని కూడా కోర్టు ప్రస్తావిస్తూ.. వివాహం తర్వాత మహిళపై ప్రధాన బాధ్యత భర్త కుటుంబానిదే అవుతుందని పేర్కొంది.

# టీమిండియా హెడ్ కోచ్‌గా గంభీర్‌ను తొలగించాలని డిమాండ్



తొలి టెస్టులో దక్షిణాఫ్రికా చేతిలో టీమిండియా 30 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. ఆ తర్వాత ఈడెన్ గార్డెన్ పిచ్‌పై పెద్ద దుమారమే రేగింది. ఈ మ్యాచ్‌లో టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ గాయం కారణంగా రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగిన విషయం తెలిసిందే. మెడ గాయంతో ఆసుప్రతిలో చేరి మ్యాచ్ మొత్తానికి దూరమయ్యాడు. అయితే, పిచ్ తొలి రోజు నుంచే బంతి బౌన్స్‌తో పాటు టర్న్ అవడం కనిపించింది. మ్యాచ్ ముగిసిన అనంతరం అభిమానులతో పాటు మాజీలు సైతం టీమిండియా హెడ్‌కోచ్ గౌతమ్ గంభీర్ వ్యూహాలపై తీవ్ర విమర్శలు గుప్పించడంతో పాటు ప్రశ్నలు లేవనెత్తారు. టెస్ట్ కోచ్‌గా గంభీర్‌ను తొలగించాలని డిమాండ్లు కూడా వచ్చాయి. తాజాగా బీసీసీఐ మాజీ అధ్యక్షుడు, క్యాబ్ చీఫ్ సౌరవ్ గంగూలీ గంభీర్‌ను తొలగించాలనే డిమాండ్లపై స్పందించారు. గౌతమ్ గంభీర్‌ను తొలగించే ప్రశ్నే లేదని.. శుభ్‌మన్ నేతృత్వంలోని ఇంగ్లండ్‌లో రాణించిందని గుర్తు చేశారు మాజీ కెప్టెన్.స్వదేశంలోనూ గొప్పగా రాణిస్తారన్న నమ్మకం తనకు ఉందన్నారు. ఈడెన్ గార్డెన్స్ పిచ్‌ను ఇలా ఎందుకు తయారు చేశారనే దానిపై చర్చ సాగుతుండగా.. ఓ చర్చలో ఈ విషయంలో మిమ్మల్ని సంప్రదించారా? అని ప్రశ్నించగా.. గంగూలీ మాట్లాడుతూ ఇందులో తన ప్రమేయం ఏమీ లేదన్నారు. టెస్టు మ్యాచుకు నాలుగు రోజుల ముందు వికెట్ తయారీ పనిని బీసీసీఐ క్యూరేటర్లు చేపడుతారని.. క్యాబ్‌కు సొంత క్యూరేటర్ బృందం ఉంటుందన్నారు. కానీ, టీమిండియా మేనేజ్‌మెంట్ నుంచి రిక్వెస్ట్‌లు వస్తాయని.. వారి అభ్యర్థలన మేరకు పిచ్ తయారు చేస్తారన్నారు. ఈడెన్ గార్డెన్స్ భారత బ్యాట్స్‌మెన్‌కు పిచ్ అనుకూలంగా లేదని బీసీసీఐ మాజీ చైర్మన్ అంగీకరించారు. ఈడెన్ గార్డన్ క్యూరేటర్ సుజన్ ముఖర్జీ సైతం స్పందించారు. టీమ్ మేనేజ్‌మెంట్, కోచ్ కోరిక మేరకు పిచ్ తయారు చేసినట్లు సుజన్ స్పష్టం చేశారు.

# స్పిన్ ఆడటం ఎలా టీమ్‌ఇండియా స్పెషల్ ఫోకస్



కోల్‌కతా: తొలి టెస్టులో దక్షిణాఫ్రికా స్పిన్ మాయలో విలవిల్లాడి ఓటమిపాలవడంతో తీవ్ర విమర్శలెదుర్కుంటున్న భారత జట్టు.. రెండో టెస్టులో సఫారీ స్పిన్నర్లను దీటుగా ఎదుర్కోవడంపై దృష్టి సారించింది. కోల్‌కతా టెస్టు ముగిసినా ఇంకా ఇక్కడే ఉన్న టీమ్‌ఇండియా.. మంగళవారం ఆప్షనల్ ప్రాక్టీస్ సెషన్‌లో స్పిన్నర్లను ఎదుర్కునే దానిపైనే ప్రధానంగా ఫోకస్ పెట్టింది. మొదటి టెస్టులో 8 మంది బ్యాటర్లు జట్టులో ఉన్నా రెండో ఇన్నింగ్స్‌లో 124 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఛేదించడంలో తడబడ్డ మెన్ ఇన్ బ్లూ.. గువహతిలో అలాంటిది పునరావృతం కాకుండా ఉండేందుకు నెట్స్‌లో ముమ్మర సాధన చేసింది. ప్రాక్టీస్‌లో భాగంగా హెడ్‌కోచ్ గౌతమ్ గంభీర్, బ్యాటింగ్ కోచ్ సీతాన్షు కలిసి.. ధృవ్ జురెల్, వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజా, సాయి సుదర్శన్, దేవ్‌దత్ పడిక్కల్ బ్యాటింగ్‌ను దగ్గర్నుంచి పరిశీలిస్తూ పలు సూచనలు చేశారు. త్రో డౌన్ స్పెషలిస్టులతో పాటు వాషింగ్టన్, ఇతర స్పిన్నర్లతో బంతులు వేయిస్తూ స్వీప్ షాట్లు, రివర్స్ స్వీప్‌లు మరింత మెరుగ్గా ఆడాలనేదానిపై సూచనలు అందించారు.ఈ సందర్భంగా గంభీర్.. జురెల్, సుదర్శన్‌తో ప్యాడ్లు లేకుండా ప్రాక్టీస్ చేయించడం గమనార్హం. ఒకటే కాలుకు ప్యాడ్ కట్టుకుని ఆడటం వల్ల.. ఎల్బీ రూపంలో ఔట్ కాకుండా ఉండటంతో పాటు ఎక్కువ భాగం బ్యాట్‌ను కాలుకు అడ్డంగా పెట్టడంతో స్పిన్నర్లను మెరుగ్గా ఆడేందుకు ఆస్కారముంటుంది. ఈ విధానం కొంత ప్రమాదంతో కూడుకున్నదే అయినప్పటికీ గౌతీ మాత్రం గువహతిలో హర్మర్, కేశవ్‌ను నిలువరించేందుకు ఇదే మెరుగైన పద్ధతని భావించినట్టు తెలుస్తున్నది. ఇక ప్రాక్టీస్‌లో జురెల్, సాయికి సుందర్ కొంతసేపు బౌలింగ్ చేసి తర్వాత అతడూ బ్యాటింగ్ ప్రాక్టీస్ చేశాడు. తొలి టెస్టులో సుదర్శన్ ఆడకపోయినా రెండో టెస్టులో కెప్టెన్ గిల్ ఆడటం అనుమానంగానే ఉన్న నేపథ్యంలో సాయిని తుది జట్టులో ఆడించే అవకాశముంది. అయితే ఎప్పట్లాగే అతడ్ని మూడో స్థానంలోనే ఆడిస్తారా? లేక కోల్‌కతా మాదిరిగా సుందర్‌ను కొనసాగిస్తారా? అన్నది ప్రస్తుతానికి సస్పెన్సే! శనివారం నుంచి గువహతి వేదికగా రెండో టెస్టు మొదలవుతుంది.భారత్‌కు రెండో విజయందోహా: ఆసియా రైజింగ్ స్టార్స్ టోర్నీలో భారత జట్టు రెండో విజయాన్ని నమోదుచేసింది. మంగళవారం దోహా వేదికగా జరిగిన గ్రూప్-బీ మ్యాచ్‌లో భారత్ 'ఏ'.. 6 వికెట్ల తేడాతో ఒమన్‌పై అలవోక విజయం సాధించింది. ఒమన్ నిర్దేశించిన 136 పరుగుల ఛేదనను యువ భారత్.. 17.5 ఓవర్లలో 4 వికెట్లు మాత్రమే కోల్పోయి ఛేదించింది. ఛేదనలో హర్ష్ దూబె (53లి) అర్ధ శతకంతో రాణించాడు. అంతకుముందు ఒమన్ తరఫున వసీమ్ అలీ (54) రాణించడంతో ఆ జట్టు నామమాత్రపు స్కోరు చేయగలిగింది.

# వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానాన్ని కోల్పోయిన రోహిత్ శర్మ




భారత వెటరన్ బ్యాటర్ రోహిత్ శర్మ వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానాన్ని కోల్పోయాడు. అది కూడా కేవలం ఒక్క పాయింట్ తేడాతో కోల్పోవడం గమనార్హం. ఇటీవల వెస్టిండీస్‌తో జరిగిన తొలి వన్డేలో సెంచరీ చేసిన న్యూజిలాండ్ ఆటగాడు డారిల్ మిచెల్ (782 పాయింట్లు) రెండు స్థానాలు ఎగబాకి టాప్ ప్లేసుకు చేరుకున్నాడు. రోహిత్ (781 పాయిట్లు) రెండో స్థానానికి పడిపోయాడు. అఫ్గానిస్థాన్ బ్యాటర్ ఇబ్రహీం జద్రాన్ (764), శుభ్‌మన్ గిల్ (745), విరాట్ కోహ్లీ (725) వరుసగా మూడు, నాలుగు, ఐదు స్థానాల్లో ఉన్నారు.మరోవైపు వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానం అందుకున్న రెండో న్యూజిలాండ్ ప్లేయర్ గా డారిల్ మిచెల్ నిలిచాడు. అంతకుముందు 1979లో గ్లెన్ టర్నర్ ఈ ఘనత సాధించాడు. కివీస్ జట్టుకు చెందిన మార్టిన్ క్రోవ్, ఆండ్రూ జోన్స్, రోజర్ ట్వోస్, నాథన్ ఆస్టిల్, కేన్ విలియమ్సన్, మార్టిన్ గప్టిల్, రాస్ టేలర్ వంటి ఆటగాళ్లు టాప్-5లో నిలిచినా వీరిలో ఒక్కరు కూడా అగ్రస్థానానికి చేరుకోలేకపోయారు. ఈ వన్డే ర్యాకింగ్స్ లో టీమిండియా ప్లేయర్లు శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్ ఒక్కో స్థానం మెరుగై వరుసగా 8వ, 16వ ర్యాంకులకు చేరుకున్నారు.ఇక కోల్‌కతా వేదికగా భారత్‌తో జరిగిన తొలి టెస్టులో రెండో ఇన్నింగ్స్ లో అర్ధ శతకం చేసిన సౌతాఫ్రికా కెప్టెన్ తెంబా బావుమా రెండు స్థానాలు జంప్ ఎగబాకి ఐదో స్థానానికి చేరుకున్నాడు. యశస్వి జైస్వాల్ ఐదు నుంచి ఏడో ర్యాంకుకు పడిపోగా.. శుభ్‌మన్ గిల్ రెండు స్థానాలు మెరుగై 11వ ర్యాంకులో కొనసాగుతున్నాడు. టీమిండియా వికెట్ కీపర్ రిషభ్ పంత్ నాలుగు స్థానాలు దిగజారి 12వ ర్యాంకులో ఉన్నాడు. బౌలింగ్ విభాగంలో సౌతాఫ్రికాతో తొలి టెస్టులో ఆరు వికెట్లు పడగొట్టిన జస్‌ప్రీత్ బుమ్రా టాప్ ప్లేస్లో కొనసాగుతున్నాడు. కుల్దీప్ యాదవ్ రెండు స్థానాలు మెరుగై 13వ ర్యాంకులో ఉన్నాడు. కల్దీప్ కెరీర్‌లోబెస్ట్ ర్యాంక్ ఇదే. రవీంద్ర జడేజా నాలుగు స్థానాలు ఎగబాకి 15వ ర్యాంకుకు చేరుకున్నాడు.

# రంజీ ట్రోఫీలో రింకూ సింగ్ ఊచకోత



రంజీ ట్రోఫీలో టీమిండియా హిట్టింగ్ సెన్సేషన్ రింకూ సింగ్‌చెలరేగుతున్నాడు. సుదీర్ఘ ఫార్మాట్‌లోనూ తనదైన బ్యాటింగ్‌తో సెంచరీల మోత మోగిస్తున్నాడు. ఈ టోర్నీలో ఉత్తరప్రదేశ్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్న రింకూ సింగ్.. బుధవారం తమిళనాడుతో డ్రాగా ముగిసిన మ్యాచ్‌లో భారీ శతకంతో విజృంభించాడు. 247 బంతుల్లో17 ఫోర్లు, 6 సిక్స్‌లతో 176పరుగుల భారీ స్కోర్ చేశాడు. అందరూ డబుల్ సెంచరీ చేస్తాడని భావించినా.. తృటిలో చేజార్చుకున్నాడు.రంజీ ట్రోఫీలో భాగంగా తమిళనాడుతో జరిగిన మ్యాచ్‌లో ఉత్తరప్రదేశ్‌తొలి ఇన్నింగ్స్‌లో 145.1 ఓవర్లలో 460 పరుగుల భారీ స్కోర్ చేసింది. 5 పరుగుల వెనుకబడి రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన తమిళనాడు ఆఖరి రోజు(బుధవారం) ఆట ముగిసే సమయానికి 2 వికెట్లకు 103 పరుగులు చేసింది. ఈ మ్యాచ్ ఫలితం తేలే పరిస్థితి లేకపోవడంతో ఇరు జట్ల కెప్టెన్లు డ్రాకు అంగీకరించారు. దాంతో నిర్ణీత సమయం కంటే ముందే ఈ మ్యాచ్ ముగిసింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన తమిళనాడు ఫస్ట్ ఇన్నింగ్స్ లో 455 పరుగుల భారీ స్కోర్ చేసింది.బాబా ఇంద్రజిత్(149), ఆండ్రూ సిద్దార్థ్(121) శతకాలతో రాణించారు. ఈ మ్యాచ్‌లో రింకూ సింగ్ భారీ శతకంతోనే యూపీ ఓటమిని తప్పించుకుంది. ఆంధ్రతో జరిగిన మ్యాచ్‌లో కూడా రింకూ సింగ్ 165 పరుగులతో అజేయంగా నిలిచాడు. తమిళనాడుపై చేసిన శతకం రింకూ సింగ్‌కు 9వ ఫస్ట్ క్లాస్ సెంచరీ. వరుసగా రెండో 150ం స్కోర్. 52 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌ల్లో 59.07 సగటుతో రాణించిన రింకూ సింగ్‌పై సర్వత్రా ప్రశంసల జల్లు కురుస్తోంది. యూపీ తరఫున ఐదో స్థానంలో ఆడుతూ అద్భుతంగా రాణిస్తున్న రింకూ సింగ్‌ను అదే స్థానంలో ఆడించాలని హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్కు నెటిజన్లు సూచిస్తున్నారు.

# ఆధార్ కార్డ్ దుర్వినియోగానికి చెక్




ఆధార్ కార్డు భద్రత దృష్ట్యా భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ మరో కీలక నిర్ణయం తీసుకునేందుకు సిద్ధమవుతోంది. వ్యక్తిగత సమాచారం దుర్వినియోగం కాకుండా నిరోధించడానికి, ఆఫ్‌లైన్ ధృవీకరణను పూర్తిగా తొలగించడానికి, కార్డుదారుడి ఫోటోకోడ్‌తో ఆధార్ కార్డులను జారీ చేయడాన్ని పరిశీలిస్తోంది. ఆధార్ కోసం కొత్త యాప్‌పై ఆన్‌లైన్ సమ్మిట్‌లో భువనేష్ కుమార్ ఈ మేరకు వెల్లడించారు.హోటళ్లు, ఈవెంట్ నిర్వాహకులు, ఇతర సంస్థల ద్వారా ఆఫ్‌లైన్ ధృవీకరణను తొలగించడానికి, వ్యక్తిగత గోప్యతను కాపాడుతూ ఆధార్‌ను ఉపయోగించి వయస్సు ధృవీకరణ ప్రక్రియను మెరుగుపరచడానికి డిసెంబర్‌లో కొత్త నియమాన్ని ప్రవేశపెట్టాలని పరిశీలిస్తున్నట్లు భువనేష్ కుమార్ తెలిపారు. ఆదార్ కార్డుపై ఏవైనా అదనపు వివరాలు ఎందుకు అవసరమో పరిశీలిస్తున్నామని భువనేష్ కుమార్ చెప్పారు. అందులో ఫోటో, కోడ్ మాత్రమే ఉండాలని ఆయన అన్నారు. "మేము మరింత సమాచారాన్ని ప్రింట్ చేస్తే, ప్రజలు దానిని నమ్ముతారు. దానిని ఎలా దుర్వినియోగం చేయాలో తెలిసిన వారు అలాగే చేస్తూనే ఉంటారు" అని ఆయన అన్నారు.ఆధార్ చట్టం ప్రకారం, ఏ వ్యక్తి ఆధార్ నంబర్ లేదా బయోమెట్రిక్ సమాచారాన్ని ఆఫ్‌లైన్ వెరిఫికేషన్ కోసం సేకరించడం, ఉపయోగించడం, నిల్వ చేయడం సాధ్యం కాదు. అయినప్పటికీ, చాలా సంస్థలు ఆధార్ కార్డుల ఫోటోకాపీలను సేకరించి నిల్వ చేస్తున్నాయి. ఆధార్ కార్డ్ కాపీలను ఉపయోగించి ఆఫ్‌లైన్ వెరిఫికేషన్‌ను తొలగించడానికి ఒక చట్టం అమలులో ఉంది. దీనిని డిసెంబర్ 1న ఆధార్ అథారిటీ పరిశీలిస్తుందని భువనేష్ కుమార్ చెప్పారు. ఆధార్‌ను ఎప్పుడూ డాక్యుమెంట్‌గా ఉపయోగించరాదని ఆయన అన్నారు. దీనిని ఆధార్ నంబర్ ద్వారా మాత్రమే ప్రామాణీకరించాలి. %ూ=% కోడ్ ఉపయోగించి ధృవీకరించాలి. లేకపోతే, దీనిని నకిలీ డాక్యుమెంట్‌గా పరిగణించవచ్చుని ఆయన పేర్కొన్నారు.అభివృద్ధిలో ఉన్న కొత్త యాప్ గురించి వివరించడానికి బ్యాంకులు, హోటళ్ళు, ఫిన్‌టెక్ కంపెనీలు మొదలైన అనేక మంది లబ్ధిదారులతో సంయుక్త సమావేశం నిర్వహి ంచింది. ఇది త్వరలో ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ యాక్ట్‌కు అనుగుణంగా ఆధార్ ప్రామాణీకరణ సేవలను మరింత మెరుగుపరిచే కొత్త యాప్, 18 నెలల్లో పూర్తిగా పనిచేయడం ప్రారంభిస్తుంది. వినియోగదారులు తమ చిరునామా రుజువులను అప్‌డేట్ చేసుకోవచ్చు. మొబైల్ ఫోన్లు లేని కుటుంబ సభ్యులను జోడించగలరు. కుటుంబంలోని ఆధార్ హోల్డర్ల మొబైల్ నంబర్‌లను అప్‌డేట్ చేయడానికి కొత్త యాప్ ముఖ గుర్తింపును కూడా ఉపయోగిస్తుందని అధికారి ఒకరు తెలిపారు.యాప్ ఎలా పని చేస్తుంది?ఈ కొత్త యాప్ యాప్ స్థానంలో ఉంటుంది. వివిధ ప్రయోజనాల కోసం వ్యక్తులను ధృవీకరించాల్సిన వివిధ సంస్థలకు ప్రామాణీకరణ ప్రక్రియను సులభతరం చేస్తుందని భువనేష్ కుమార్ చెప్పారు. ఈ కొత్త యాప్ యాప్ ద్వారా నిర్వహించే ఆధార్ ధృవీకరణ మాదిరిగానే పనిచేస్తుందని ఆయన అన్నారు. ప్రామాణీకరణ సేవ వివిధ ఉపయోగాలను కలిగి ఉంటుంది. ఆధార్ ప్రామాణీకరణ సేవల కోసం కొత్త ఉపయోగాలపై సంస్థలు %ఖ×ణూ×%కి అభిప్రాయాన్ని అందించగలవని ఆయన అన్నారు. ఈవెంట్‌లు, సినిమా హాళ్లు, కనీస వయోపరిమితి 18 సంవత్సరాలతో కొన్ని ఉత్పత్తుల కొనుగోలు, అలాగే విద్యార్థుల ధృవీకరణ, హోటళ్లలో చెక్-ఇన్, నివాస సంఘాలలోకి ప్రవేశించడం వంటి వివిధ పరిస్థితులలో వ్యక్తులను ధృవీకరించడంలో ఈ కొత్త యాప్ సహాయపడుతుందని మరో అధికారి తెలిపారు.ఆఫ్‌లైన్ వెరిఫికేషన్ రిక్వైరింగ్ ఎంటిటీస్ వ్యవస్థలను నవీకరించడానికి అధికారిక అధికారం ఆన్‌లైన్‌లో వివరాలను ప్రచురించింది. ఆధార్ నంబర్ హోల్డర్‌లను ఆన్‌లైన్‌లో భౌతిక ఉనికికి రుజువుగా ధృవీకరించడానికి ఈ కొత్త వ్యవస్థను ఉపయోగించవచ్చని పేర్కొన్నారు. ఆధార్ హోల్డర్ కోడ్‌ను స్కానర్‌కు చూపిస్తారని అధికారి తెలిపారు. అప్పుడు సిస్టమ్ ముఖ ధృవీకరణ కోసం ప్రాంప్ట్ చేస్తుంది. ఇది ఆధార్ నంబర్ హోల్డర్ ఉనికికి రుజువుగా కూడా ఉపయోగపడుతుంది. "త్వరలో కోసం ఒక అప్లికేషన్‌ను తెరుస్తాము" అని అధికారులు తెలిపారు. "వివరాలను ధృవీకరిస్తాము. ఆమోదించిన తర్వాత, ఆధార్ డేటాబేస్ నుండి డేటాను అప్‌డేట్ చేయడానికి కోడ్‌ను యాక్సెస్ చేయడానికి సాంకేతిక ఏకీకరణను ప్రారంభించాల్సి ఉంటుంది." అని అధికారులు వివరించారు.

# రూ.50 వేల జీతంతో 2 కోట్లు ఎలా సంపాదించాలి అద్భుతమైన ఫార్ములా



మీరు తక్కువ సమయంలో నిబంధనల ప్రకారం పెట్టుబడి పెడితే, మీకు త్వరగా ఫలితాలు వస్తాయి. అలాంటప్పుడు మీరు 50 వేల జీతంతో 2 కోట్లు కూడా సంపాదించవచ్చు. పెట్టుబడి నుండి మంచి ఫలితాలను పొందడానికి ఖర్చు పరిమితిని నిర్ణయించడం ఒక పెద్ద సమస్య. ప్రతి నెలా పెట్టుబడిదారుడు తన జీతంలో కొంత భాగాన్ని పెట్టుబడి కోసం కేటాయించాలి. 2 కోట్ల లక్ష్యం కోసం 50-30-10-10 నియమాన్ని పాటించడం చాలా ముఖ్యం. నిపుణులు జీతాన్ని నాలుగు భాగాలుగా విభజించమని సలహా ఇస్తున్నారు. అవసరమైన ఖర్చులు, అభిరుచులు, పొదుపులు, పెట్టుబడులు.ఈ సూత్రాన్ని ఎలా అనుసరించాలి?స్టెప్- 1: ఉదాహరణకు, రూ. 50,000 జీతంలో రూ. 25,000 (50%) అద్దె, యుటిలిటీలు, పిల్లల చదువు, కిరాణా సామాగ్రి, రవాణా మరియు వంటి ముఖ్యమైన ఖర్చులకు కేటాయించవచ్చు. ఈ ఖర్చులు చాలా ముఖ్యమైనవి. అందుకే వాటికి ప్రాధాన్యత ఇవ్వాలి.స్టెప్ 2: ఆ తర్వాత మిగిలిన 15,000 (30%) హాబీలు, జీవనశైలి కార్యకలాపాలకు ఖర్చు చేయాలి. ఇందులో బయటకు వెళ్లడం, సినిమాలు చూడటం, ఆన్‌లైన్‌లో షాపింగ్ చేయడం, బయట తినడం వంటివి ఉంటాయి. ఈ ఖర్చు సమతుల్య, ఆనందదాయకమైన జీవితాన్ని కొనసాగించడంలో సహాయపడుతుంది.స్టెప్ -3: మిగిలిన మూడవ భాగం 5,000 (10%) పెట్టుబడి కోసం ఇవ్వాలి. దీనిలో నుండి డబ్బును మ్యూచువల్ ఫండ్ , స్టాక్ మార్కెట్, బంగారం లేదా %ఙాఖీ% వంటి ప్రదేశాలలో ఉంచాలి. అక్కడ అది కాలక్రమేణా పెరుగుతుంది.మిగిలిన డబ్బును మీరు దేనికి ఇస్తారు?చివరి 10% అంటే, 5,000. అత్యవసర నిధి, బీమా కోసం రిజర్వ్ చేయాలి. ఇది వైద్య అత్యవసర పరిస్థితులు లేదా ఊహించని ఖర్చుల విషయంలో రక్షణ కల్పిస్తుంది.ఇది కూడా చదవండి: నుండి రూ. 60 లక్షల గృహ రుణం తీసుకోవడానికి మీ జీతం ఎంత ఉండాలి. ఎంత?రూ.2 కోట్ల నిధిని ఎలా సేకరించాలి?రూ.50,000 జీతం నుండి రూ.2 కోట్ల నిధిని సృష్టించడానికి క్రమశిక్షణా పెట్టుబడి అవసరం. 12% కాంపౌండ్ వార్షిక రాబడి () ఉన్న మ్యూచువల్ ఫండ్‌లో ప్రతి నెలా రూ.5,000 పెట్టుబడి పెడితే అది దాదాపు 31 సంవత్సరాలలో రూ.2 కోట్లకు పెరుగుతుంది. అయితే ఈ కాలపరిమితిని తగ్గించవచ్చు. నెలకు రూ. 5,000 తో ప్రారంభించి పెట్టుబడిని ఏటా 10% (స్టెప్-అప్ ) పెంచడం ద్వారా ఈ నిధి దాదాపు 25 సంవత్సరాలలో రూ. 2 కోట్లకు చేరుకుంటుంది. అదే సగటు 12%.జీతం పెరిగినప్పుడు పెట్టుబడిని పెంచాలి:జీతం పెరుగుదలతో పాటు వార్షిక పెట్టుబడిని పెంచడం నిధికి ఊతం ఇస్తుందని గుర్తుంచుకోండి. అలాంటప్పుడు ఆర్థిక లక్ష్యాలను వేగంగా చేరుకునే అవకాశం ఉంది. అయితే ఈ సందర్భంలో నిరంతర పెట్టుబడి చాలా ముఖ్యం. ఎవరైనా మధ్యలో ని ఆపివేస్తే ఫండ్‌లోని డబ్బు మొత్తం తగ్గవచ్చు. అదనంగా ప్రధాన ఆర్థిక విపత్తుల నుండి పెట్టుబడిని రక్షించడానికి టర్మ్, ఆరోగ్య బీమాను గుర్తుంచుకోవాలి.

# నో రిస్క్ నో లాస్ అతి తక్కువ పెట్టుబడితో చేతికి రూ.18లక్షలు



ప్రస్తుత ఆధునిక యుగంలో మార్కెట్ రిస్క్ లేకుండా సురక్షితమైన పెట్టుబడి, మంచి ఆదాయం కోసం చూస్తున్న ప్రతి ఒక్కరికీ పోస్ట్ ఆఫీస్ రికరింగ్ డిపాజిట్ పథకం ఒక అద్భుతమైన ఎంపిక. ఈ పథకానికి పూర్తి ప్రభుత్వ హామీ ఉండడం వల్ల ఇందులో ఎలాంటి ప్రమాదం లేకుండా స్థిరమైన ఆదాయాన్ని ఆశించవచ్చు. తమ భవిష్యత్ నిధిని క్రమంగా పెంచుకోవాలని కోరుకునే వారికి ఈ పథకం చాలా అనుకూలంగా ఉంటుంది.ఈ పథకం అతి ముఖ్యమైన ప్రత్యేకత ఏమిటంటే.. ఇందులో వడ్డీని నెలవారీగా కాంపౌండింగ్ చేస్తారు. అంటే అసలుపై మాత్రమే కాకుండా ప్రతి నెలా జమ అయ్యే వడ్డీపై కూడా మళ్లీ వడ్డీని చెల్లించడం జరుగుతుంది. ఈ కాంపౌండింగ్ పద్ధతి ద్వారా పెట్టుబడిదారుని మొత్తం ఆదాయం గణనీయంగా పెరుగుతుంది. ఈ పథకం యొక్క లాక్ ఇన్ కాలం 5 సంవత్సరాలు.ఈ పథకం అతి ముఖ్యమైన ప్రత్యేకత ఏమిటంటే.. ఇందులో వడ్డీని నెలవారీగా కాంపౌండింగ్ చేస్తారు. అంటే అసలుపై మాత్రమే కాకుండా ప్రతి నెలా జమ అయ్యే వడ్డీపై కూడా మళ్లీ వడ్డీని చెల్లించడం జరుగుతుంది. ఈ పథకంలో గరిష్ట పెట్టుబడి పరిమితి అంటూ ఏదీ లేదు.మీరు సింగిల్ లేదా జాయింట్ ఖాతాను తెరవవచ్చు. తల్లిదండ్రులు 10 ఏళ్ల కంటే ఎక్కువ వయస్సు ఉన్న మైనర్ పిల్లల పేరు మీద కూడా ఈ ఖాతాను ప్రారంభించవచ్చు. ఈ పథకంలో పెట్టుబడి పెట్టడం చాలా సులభం. కేవలం నెలకు కనీసం రూ.100 తో దీన్ని ప్రారంభించవచ్చు. ఈ పథకంలో గరిష్ట పెట్టుబడి పరిమితి అంటూ ఏదీ లేదు.ఇది 5 ఏళ్ల ప్రణాళిక అయినప్పటికీ అత్యవసరమైతే మూడు సంవత్సరాల తర్వాత దాన్ని మూసివేసే ఆప్షన్ ఉంది. అయితే వాయిదాలను ఆలస్యం చేస్తే ప్రతి రూ.100 కు రూ.1 చొప్పున జరిమానా వర్తిస్తుంది. దురదృష్టవశాత్తూ పెట్టుబడిదారుడు మరణించినట్లయితే, డిపాజిట్ మొత్తం, జమ అయిన వడ్డీ మొత్తం నామినీకి ట్రాన్స్‌ఫర్ అవుతుంది. ఇది 5 ఏళ్ల ప్రణాళిక అయినప్పటికీ అత్యవసరమైతే మూడు సంవత్సరాల తర్వాత దాన్ని మూసివేసే ఆప్షన్ ఉంది. అయితే వాయిదాలను ఆలస్యం చేస్తే ప్రతి రూ.100 కు రూ.1 చొప్పున జరిమానా వర్తిస్తుంది. దురదృష్టవశాత్తూ పెట్టుబడిదారుడు మరణించినట్లయితే, డిపాజిట్ మొత్తం, జమ అయిన వడ్డీ మొత్తం నామినీకి ట్రాన్స్‌ఫర్ అవుతుంది.

# దేవుళ్లపై రాజమౌళి వ్యాఖ్యలు



వారణాసి సినిమా ఈవెంట్ కోసం రాజమౌళి ఎంతో శ్రమించారు. ఈవెంట్ ను సక్సెస్ చేయడానికి రాత్రింబవళ్లు కష్టపడ్డారు. ఆయన అనుకున్నట్లే ఈవెంట్ అంతా బాగా జరిగినప్పటకీ మధ్యలో కొన్ని అవాంతరాలు ఎదురయ్యాయి. దీంతో జక్కన్న కాస్త ఫ్రస్టేషన్ అయ్యారు. ఇదే క్రమంలో దేవుళ్లపై తనకు నమ్మకం లేదంటూ కొన్ని వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఇప్పుడీ కామెంట్స్ తీవ్ర దుమారం రేపుతున్నాయి. ఇప్పటికే కొందరు రాజమౌళిపై పోలీసులకు ఫిర్యాదు కూడా చేశారు. వారణాసి గ్లింప్స్ వీడియో లేట్ అయితే ఏకంగా దేవుడనే తప్పు పడతావా? అంటూ కొందరు రాజమౌళిపై తీవ్రస్థాయిలో మండి పడుతున్నారు. అయితే దీనిపై ఇప్పటివరకు రాజమౌళి గాని వారణాసి ఈవెంట్ టీం గానీ అధికారికంగా స్పందించలేదు. అయితే జబర్దస్త్ కమెడియన్ హైపర్ ఆది మాత్రం వారణాసి ఈవెంట్ వివాదంపై స్పందించాడు. ప్రియదర్శి హీరోగా వస్తున్న ప్రేమంటే మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్ కు హైపర్ ఆది హాజరయ్యారు. అతను మాట్లడుతూ సోషల్ మీడియాలో ఇష్టం వచ్చినట్టు డైరెక్టర్లు, హీరోలపై ట్రోల్స్ చేయడం చాలా దారుణమని ఆవేదన వ్యక్తం చేశాడు.'వారణాసి ఈవెంట్ లో రాజమౌళి దేవుడిని అవమానించలేదు. తన గ్లింప్స్ వీడియో కాస్త లేట్ అయిందని హనుమంతుడిపై అలిగాడు. అంతే తప్ప ఏ దేవుడిని అవమానించలేదు. సోషల్ మీడియాలో ఏదో ఒక రకంగా సినీ సెలబ్రిటీలను ట్రోల్ చేయాలనే వాళ్లు ఎక్కువైపోయారు. అందులో భాగంగానే రాజమౌళి ఏ పోస్టర్ వదిలినా దాన్ని ట్రోల్ చేసస్తున్నారు. సినిమా కోసం ఎన్టీఆర్ గారు సన్నబడితే ట్రోలింగ్, అల్లు అర్జున్ నవ్వితే ట్రోలింగ్, సాయి ధర్మ్ తేజ్ ఆక్సిడెంట్ వల్ల మాట్లాడలేకపోయినా ట్రోలింగ్, ప్రభాస్ గారి లుక్స్‌పై ట్రోలింగ్, రామ్ చరణ్ గారి 'చికిరి' సాంగ్‌పై కూడా ట్రోలింగ్, ఆఖరికి చిరంజీవిపై ఇష్టం వచ్చినట్టు ట్రోల్ చేయడం అలవాటు అయింది. ఇలాంటివి తగ్గించుకోవాలి' అని హైపర్ ఆది చెప్పుకొచ్చాడు. మరి దీనిపై సినీ అభిమానులు ఎలా రియాక్ట్ అవుతారో చూడాలి.

# చీరలో అందాల తారలా

టాలీవుడ్ క్రేజీ బ్యూటీ, అందాల ముద్దుగుమ్మ శ్రీలీల గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ అమ్మడు ప్రస్తుతం టాలీవుడ్, బాలీవుడ్‌లో వరసగా సినిమాలు చేస్తూ తన నటనతో అందరినీ ఆకట్టుకుంటుంది. వరసగా అవకాశాలు అందుకుంటూ ఫుల్ బిజీ బీజీగా గడిపేస్తుంది ఈ చిన్నది.యంగ్ బ్యూటీ అందాల ముద్దుగుమ్మ శ్రీలీల గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ అమ్మడు తన అందం, క్యూట్ నెస్‌తో తెలుగు అభిమానుల మనసు దోచుకుంది. వరసగా సినిమాలు చేస్తూ మంచి ఫేమ్ సంపాదించుకుంది.యంగ్ బ్యూటీ అందాల ముద్దుగుమ్మ శ్రీలీల గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ అమ్మడు తన అందం, క్యూట్ నెస్‌తో తెలుగు అభిమానుల మనసు దోచుకుంది. వరసగా సినిమాలు చేస్తూ మంచి ఫేమ్ సంపాదించుకుంది.పెళ్లి సంద%ఱ% మూవీతో తెలుగు చిత్రపరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చిన బ్యూటీ, మొదటి సినిమాతో అందరి మనసు దోచేసింది. తన గ్లామర్, నటన, అందంతో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. దీంతో ఈ మూవీ తర్వాత ఈ అమ్మడుకు వరసగా అవకాశాలు దక్కాయి.పెళ్లి సంద%ఱ% మూవీతో తెలుగు చిత్రపరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చిన బ్యూటీ, మొదటి సినిమాతో అందరి మనసు దోచేసింది. తన గ్లామర్, నటన, అందంతో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. దీంతో ఈ మూవీ తర్వాత ఈ అమ్మడుకు వరసగా అవకాశాలు దక్కాయి.తర్వాత రవితేజ సరసన ధమాకా సినిమాలో నటించి, ఆ మూవీలో తన డాన్స్‌తో మంచి ఫేమ్ సంపాదించుకుంది. దీంతో యూత్‌లో మంచి క్రేజ్ సంపాదించుకుంది. ఈ మూవీ బ్లాక్ బస్టర్ అవ్వడంతో ఈ అమ్మడు క్రేజ్ విపరీతంగా పెరిగిపోయింది.తర్వాత రవితేజ సరసన ధమాకా సినిమాలో నటించి, ఆ మూవీలో తన డాన్స్‌తో మంచి ఫేమ్ సంపాదించుకుంది. దీంతో యూత్‌లో మంచి క్రేజ్ సంపాదించుకుంది. ఈ మూవీ బ్లాక్ బస్టర్ అవ్వడంతో ఈ అమ్మడు క్రేజ్ విపరీతంగా పెరిగిపోయింది.ఇక దీని తర్వాత చాలా సినిమాల్లో నటించి మెప్పించింది ఈ చిన్నది. అయితే ఈ అమ్మడు చేసిన చాలా సినిమాలో డిజాస్టర్ అవ్వడంతో తెలుగులో అవకాశాలు పూర్తిగా తగ్గిపోయాయి. దీంతో కొన్ని రోజులు బ్రేక్ ఇచ్చిన ఈ అమ్మడు, తర్వాత పుష్ప2లో ఐటమ్ సాంగ్‌తో మంచి ఫేమ్ తెచ్చుకుంది.ఇక దీని తర్వాత చాలా సినిమాల్లో నటించి మెప్పించింది ఈ చిన్నది. అయితే ఈ అమ్మడు చేసిన చాలా సినిమాలో డిజాస్టర్ అవ్వడంతో తెలుగులో అవకాశాలు పూర్తిగా తగ్గిపోయాయి. దీంతో కొన్ని రోజులు బ్రేక్ ఇచ్చిన ఈ అమ్మడు, తర్వాత పుష్ప2లో ఐటమ్ సాంగ్‌తో మంచి ఫేమ్ తెచ్చుకుంది.ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఈ అందాల తారా, తాజాగా చీరలో తన అందంతో కుర్రకారు మనసు దోచేస్తుంది. ప్రస్తుతం ఈ ఫొటోలు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఈ అందాల తారా, తాజాగా చీరలో తన అందంతో కుర్రకారు మనసు దోచేస్తుంది. ప్రస్తుతం ఈ ఫొటోలు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.



# నా కథకు ఆయనే హీరో! అదిరిపోయిన ఆంధ్రా కింగ్ తాలుఖా ట్రైలర్





రామ్ భాగ్యశ్రీ భోర్సే )జంటగా, రియల్ స్టార్ ఉపేంద్ర కీలక పాత్రలో నటించిన చిత్రం ఆంధ్రా కింగ్ తాలుఖా మిస్ షెట్టి మిస్టర్ పొలిశెట్టి వంటి సెన్సిబుల్ చిత్రం తర్వాత మహేశ్ బాబు దర్శకత్వం వహిస్తున్నాడు.టైటిల్ ప్రకటన నుంచే మంచి బజ్ తెచ్చుకున్న ఈ సినిమా ఆపై వచ్చిన టీజర్, పాటలు అంచనాలను మరింతగా పెంచేశాయి. మరో వారంలో ఈ చిత్రం ప్రేక్షకుల ఎదుటకు రానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ తాజాగా మంగళవారం ఈ మూవీ ఆఫీసియల్ ట్రైలర్ రిలీజ్ చేశారు.ట్రైలర్ చూస్తుంటే మ్యాటర్ గట్టిగానే ఉన్నట్లు తెలుస్తోంది. సూర్య అనే సినిమా హీరోకు వీరాభిమాని అయిన సాగర్ అనే మధ్య తరగతి యువకుడి కథగా ఈ సినిమా తెరకెక్కినట్లు ఇట్టే అర్థమవుతుంది. ఉన్న ఊరిలో ఎన్నో అవమానాలు భరించిన సాగర్ తానేంటే, తన హీరో ఏంటో నిరూపించాలని డిసైడ్ అవడం.. అదే సమయంలో తన అభిమానిని కలవడం కోసం హీరో చేసే ప్రయత్నం నేపథ్యంలో సినిమా ఔట్ అండ్ ఔట్ ఎమోషనల్ జర్నీగా ఉండనున్నట్లు అర్థమవుతుంది. మీరూ ట్రైలర్ పై లుక్కేయండి.

# మళ్లీ చిక్కుల్లో బిగ్‌బాస్




బిగ్ బాస్ రియాలిటీ షోలు బుల్లితెర ప్రేక్షకులకు బాగానే ఎంటర్ టైన్మెంట్ అందిస్తున్నాయి. అదే సమయంలో వివాదాలు కూడా ఎదుర్కొంటున్నాయి. ముఖ్యంగా బిగ్ బాస్ కన్నడ షో ఈసారి వరుస వివాదాల్లో ఎదుర్కొంటోంది. షో వల్ల పర్యావరణానికి హాని కలుగుతుందంటూ ఆ మధ్యన కర్ణాటక రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డు బిగ్ బాస్ నిర్వాహకులను నోటీసులు జారీ చేసింది. వెంటనే రియాలిటీ షో ను నిలిపివేయాలంటూ ఆదేశాలిచ్చింది. అయితే ఎలాగోలా ఈ వివాదం సమసిపోయింది. అయితే ఇప్పుడు ఈ రియాటీషో మరో వివాదంలో చిక్కుకుంది. 'బిగ్ బాస్ కన్నడ సీజన్ 12' పోటీదారు గిల్లిపై ప్రముఖ ఆర్టిస్ట్ హెచ్.సి. కుషాల పోలీసులకు ఫిర్యాదు చేశారు. కుషాల దాఖలు చేసిన ఫిర్యాదు ఆధారంగా, మహిళా కమిషన్ బెంగళూరు పోలీస్ కమిషనర్‌కు లేఖ రాసింది. దర్యాప్తు చేసి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది.గిల్లి నట బిగ్ బాస్ ఇంట్లో అమ్మాయిలను వేధిస్తున్నారని ఆర్టిస్ట్ కుషాల ఆరోపించారు. అందుకే ఆమె మహిళా కమిషన్‌కు ఫిర్యాదు చేసింది. ఈ ఫిర్యాదు ఆధారంగా మహిళా కమిషన్ పోలీస్ కమిషనర్‌కు లేఖ రాశారు. తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మహిళా కమిషన్ లేఖ రాశారు. తన ఫిర్యాదు గురించి మీడియాకు వివరించారు కుషాల. గిల్లి అమ్మాయిలను హింసించడానికి బిగ్ బాస్ షోకు వచ్చాడని ఆమె ఆరోపించారు.'గిల్లి ఒక కమెడియన్. కానీ అతనికి కామెడీ అంటే ఏమిటో తెలియదు? అతను చేసే పనికి మీరు నవ్వితే, మీరు కొంచెం రిలాక్స్ అవ్వాలి. కానీ బిగ్ బాస్ షోలో అలా కాదు. అమ్మాయిలను హింసించడానికి గిల్లి బిగ్ బాస్ షోకు వచ్చాడు. ఇందుకోసమే అతనికి లక్షలు తీసుకుని మరీ రియాలిటీ షోకు రప్పించారు' అని కుషాల ఆరోపించారు. ఇది గిల్లి గురించి మాత్రమే కాదు. అమ్మాయిలను ఎగతాళి చేయడానికి ఈ రియాలిటీ షో ఉన్నట్లుంది. అశ్విని గౌడ మాట్లాడటం చూస్తే అమ్మాయిలకు స్ఫూర్తి దాయకంగా ఉంది. కానీ గిల్లి ఏ సందేశం ఇస్తున్నారు? అతనిని ఎందుకు హౌస్ లోకి తీసుకున్నారు?' అని కుశల ప్రశ్నించారు.

# నేను అలాంటి అమ్మాయిని కాను.



కాయదు లోహర్.. డ్రాగన్ సినిమాతో ఒక్కసారిగా సెన్సేషన్ గా మారిపోయింది ఈ ముద్దుగుమ్మ. కాయదు లోహర్.. మోడల్ గా కెరీర్ మొదలు పెట్టి ఆతర్వాత హీరోయిన్ గా మారింది. తన నటనతో ఈ చిన్నది మంచి ఫాలోయింగ్ సొంతం చేసుకుంది. ఆమె 2000 ఏప్రిల్ 11న అస్సాంలోని తేజ్‌పూర్‌లో జన్మించింది. ప్రస్తుతం ఈ బ్యూటీ పూణేలో నివసిస్తోంది. గతంలో కొన్ని సినిమాలు చేసినప్పటికీ ఈ చిన్నది రీసెంట్ గా వచ్చిన డ్రాగన్ సినిమాతో ఒక్కసారిగా పాపులర్ అయ్యింది. ఇదిలా ఉంటే ఇప్పుడు కాయదు లోహర్ మొనీమధ్య ఊహించని చిక్కుల్లో పడింది. కాయదు లోహర్ వివాదంలో చిక్కుకుంది. టాస్మాక్ స్కామ్ తో సంబంధం ఉన్న నిందితులు నిర్వహించిన నైట్ పార్టీలో ఈ భామ పాల్గొన్నట్లు వార్తలు వచ్చాయి. దాంతో ఈ న్యూస్ కోలీవుడ్ లో తెగ వైరల్ అయ్యింది.తాజాగా దీని పై కాయదు స్పందించింది. నైట్ పార్టీ కోసం రూ.35 లక్షలు తీసుకోవడం, మద్యం స్కామ్ తో సంబంధాల ఆరోపణలపై కాయదు లోహర్ ఆసక్తికర కామెంట్స్ చేసింది. కాగా కొద్దిరోజుల క్రితం.. కాయదు లోహర్‌పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఆరోపణలు చేసింది. ఈ ఆరోపణలు ఇప్పుడు కోలీవుడ్ లో తెగ వైరల్ అయ్యాయి. తమిళనాడు రాష్ట్ర మద్యం సంస్థ స్కామ్‌తో సంబంధం కలిగి ఉన్నాయని వార్తలు వచ్చాయి. %జుణ% దాదుల సమయంలో కాయదు లోహర్ కు ఈ స్కామ్‌తో సంబంధం ఉన్న వ్యక్తులతో సన్నిహితంగా ఉన్నట్లు తేలింది. అంతే కాదు ఈ బ్యూటీ స్కామ్‌తో సంబంధం ఉన్న వ్యక్తులు నిర్వహించిన నైట్ పార్టీలకు హాజరైందని కూడా వెలుగులోకి వచ్చింది.ఆయన మనవడు ఇప్పుడు ఇండస్ట్రీలో తోపు.తాజాగా కాయదు లోహర్ మాట్లాడుతూ.. ప్రజలు తన గురించి ఇలా మాట్లాడటం కష్టంగా ఉందని తెలిపింది. పుకార్లను ఎదుర్కోవడం కష్టంగా ఉంది.. "ఇది అంత సులభం కాదు. నేను దీని గురించి చాలా కాలంగా ఆలోచిస్తున్నాను. నేను అలాంటి నేపథ్యం నుంచి రాలేదు. ఇలాంటివి నాకు చాలా కొత్త. ప్రజలు నా గురించి మాట్లాడుతున్న ఏదైనా నన్ను ఇంతగా బాధపెడుతుందని నేను ఎప్పుడూ అనుకోలేదు. నేను నిద్ర పోదామంటే, ప్రజలు నా గురించి ఇలా అనుకుంటున్నారనే ఆలోచన నాకు నిద్ర రాకుండా చేస్తుంది. ఎందుకంటే నేను ప్రపంచంలో ఎవరి గురించి కూడా ఇలా అనుకోను అంటూ ఎమోషనలైంది కాయదు. అలాగే నేను ఎప్పుడూ ప్రజలతో కలివిడిగా ఉండటానికి ప్రయత్నిస్తా.. నేను నా కలలను నెరవేర్చుకుంటూ వెళ్తున్నా.. నేను ఏమి తప్పు చేశానో నాకు తెలియదు. నేను ఈ కామెంట్లు చూసినప్పుడు, ప్రజలు దాని గురించి మాట్లాడుతున్నప్పుడు, చదవడం అంత సులభం కాదు. టే, నన్ను ఎందుకు టార్గెట్ చేసుకుంటున్నారు.? నేను ప్రేమను పంచుతూనే ఉంటా. కృతజ్ఞతతో ఉంటాను అని చెప్పుకొచ్చింది.

# టాలెంట్ ఉన్న వారిని ఎవరు ఆపలేరు



హీరో అల్లరి నరేష్ అప్ కమింగ్ థ్రిల్లర్ '12%ూ% రైల్వే కాలనీ' ఎక్సయిటింగ్ ప్రమోషనల్ కంటెంట్ తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది. నూతన దర్శకుడు నాని కాసరగడ్డ దర్శకత్వంలో, శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ బ్యానర్‌పై శ్రీనివాసా చిట్టూరి నిర్మించారు. పవన్ కుమార్ సమర్పణలో పొలిమేర మూవీ సిరీస్ తో పాపులరైన డాక్టర్ అనిల్ విశ్వనాథ్ షోరన్నర్‌గా పనిచేస్తున్నారు. ఆయన ఈ చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే, డైలాగ్స్ రాశారు. కామాక్షి భాస్కర్ల హీరోయిన్ గా నటిస్తున్నారు. నవంబర్ 21న ఈ సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ గ్రాండ్‌గా ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు.ప్రీరిలీజ్ ఈవెంట్ లో హీరో అల్లరి నరేష్ మాట్లాడుతూ.. "అందరికి నమస్కారం. 64 సినిమాలు చేశాను. రిలీజ్ డేట్ దగ్గర పడుతుంటే టాక్ ఏంటి, ఓపెనింగ్స్ ఏమిటి ? ఎలాంటి రివ్యూస్ వస్తాయనే టెన్షన్ గా ఉంటుంది. కానీ నాని ఫస్ట్ సినిమా చేస్తున్నాడు. తనకి ఎక్కడ టెన్షన్ లేదు( నవ్వుతూ) ఇంత కాన్ఫిడెన్స్ గా ఉండడానికి కారణం మా దగ్గర ఉన్న ప్రోడక్ట్ అంత స్ట్రాంగ్ గా ఉంది. నాంది సినిమా చేస్తున్నప్పుడు విజయ్ ఎలా చేస్తాడో అని కన్సర్న్ తో ఉండేవారు హరీష్ గారు. అలాంటి గురువు ఎవరికైనా ఉండాలి. అనిల్ గారు కూడా నాని ఈ సినిమా చేస్తున్నప్పుడు అంతే కేర్ తీసుకున్నారు. ఇండస్ట్రీలో టాలెంట్ ఉన్న వారిని ఎవరు ఆపలేరు. నేను 35 మంది కొత్త డైరెక్టర్స్ తో పని చేశాను. దాంట్లో చాలా మంది సక్సెస్ అయ్యారు. కొంతమంది అవ్వలేదు. ఒక డైరెక్టర్ గారి అబ్బాయిగా నేను వాళ్ళ అందరితో ఎప్పుడూ ఉంటాను అని అన్నారు నరేష్.అలాగే ఆయన మాట్లాడుతూ.. నేను డైరెక్టర్ ఆర్టిస్ట్ ప్రొడ్యూసర్ ఆర్టిస్ట్ గా ఉండాలనుకుంటున్నాను. గెటప్ శ్రీను హర్ష జీవన్ ఎక్కడ విసుక్కోకుండా చాలా ఓపికతో ఈ సినిమా చేశారు. రమేష్ కాంప్రమైజ్ కాకుండా అద్భుతమైన విజువల్స్ ఇచ్చారు. ఇలాంటి సినిమాలకి విజువల్స్ బ్యాగ్రౌండ్ స్కోర్స్ సౌండ్ డిజైన్ అద్భుతంగా ఉండాలి. ఈ మూడింటిలో మేము సక్సెస్ అయ్యాం. భీమ్స్ గారికి నాకు ఇది చాలెంజింగ్ ఫిలిం. ఇలాంటి జానర్ సినిమా ఇప్పటివరకు ఎప్పుడు చేయలేదు. నువ్వా నేనా సమయంలో భీమ్స్ లో ఎంత కసి ఉందో ఇప్పుడు అంతే ఉంది. తను చాలా బిజీగా ఉండడం హ్యాపీగా ఉంది. ఈ సినిమా చూసిన తర్వాత నా గురించి కంటే భీమ్స్ గురించి ఎక్కువ రాస్తారు. కామాక్షి, అనిల్ ప్రొఫెషనల్ గా డాక్టర్స్. పొలిమేర లాంటి సినిమా చేసి తమను తాము ప్రూవ్ చేసుకుని అంచెలంచెలుగా ఎదిగి ఒక ప్యాషన్ తో వర్క్ చేస్తున్నారు. ఈ సినిమాకి పనిచేసిన అందరూ కూడా సిన్సియర్ గా కష్టపడ్డారు. నా సామి రంగ చేసినప్పుడు నా కాలికి దెబ్బ తగిలింది. చిట్టూరి గారు సెంటిమెంట్ అన్నారు. (నవ్వుతూ) నిజంగా సినిమా పెద్ద హిట్ అయింది. ఈ సినిమా చేసినప్పుడు కూడా నా భుజానికి గాయమైంది. తప్పకుండా ఈ సినిమా కూడా చాలా పెద్ద హిట్ అవుతుంది. ప్రొడ్యూసర్ ఎక్కడ కాంప్రమైజ్ కాకుండా ఈ సినిమా ఈ సినిమాని తీశారు. సినిమాలో పనిచేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు. నవంబర్ 21న ఈ సినిమా ప్రేక్షకులకు ముందుకు వస్తుంది. తప్పకుండా అందరూ కూడా ఈ సినిమాని థియేటర్స్ లో చూడాలని కోరుకుంటున్నాను.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794